ప్రజాశక్తి

ఆదివారం 31 ఆగస్టు 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

నిండుగా నాగార్జునసాగర్, పులిచింతల

నిండుకుండలా జలాశయాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో జలాశయాలకు జళకళ కొనసాగుతోంది. దాదాపు నెల రోజులుగా వరద ప్రవాహం కొనసాగడం వల్ల నాగార్జున సాగర్, బుగ్గవాగు, పులిచింతల, ప్రకాశం బ్యారేజికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీని వల్ల గుంటూరు,పల్నాడు జిల్లాల్లో భూగర్భ జలాలు పెరిగాయని అధికారులు తెలిపారు.

గత నెల రోజుల కాలంలో విస్తారంగా వర్షాలు కురవడం, వరదలు రావడం వల్ల జిల్లాలో సగటున మూడు మీటర్ల వరకు భూ గర్భ జల మట్టం పెరిగినట్టు అంచనా వేస్తున్నారు. దీని వల్ల బోర్ల వినియోగదారులకు నీటి వినియోగం సులభతరంగా మారింది. గత జులైలో కూడా జిల్లాలో ఆశాజనకంగా వర్షాలు కురిశాయి. ఆగస్టు 13,14 తేదీల్లో కురిసిన అతి భారీ వర్షాల వల్ల కూడా నీటి మట్టం పెరిగింది. తాజాగా శనివారం సాయంత్రం వివిధ జలాశలయాలకు వరద ప్రవాహం కొనసాగింది. శ్రీశైలం నుంచి శనివారం సాయంత్రం 2.55 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల

పెరిగిన భూగర్భ జలాలు

చేయగా నాగార్జున సాగర్‌కు 2.50 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోంది. సాగర్ నుంచి 2.38 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. ఇందులో పులిచింతలకు 2.38 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోంది. పులిచింతల నుంచి 2.13 లక్షల క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు.

ప్రకాశం బ్యారేజి 2.99 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా ఇదే స్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజి నుంచి గత నెల రోజుల కాలంలో వరద నీరు భారీగా సముద్రం పాలైంది. గరిష్టంగా ఐదు లక్షల క్యూసెక్కుల నీరు కొన్ని రోజుల పాటు దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం నాగార్జున సాగర్ .జలాశయం గరిష్ట నీటి నిల్వ 312 టిఎంసిలుగా కాగా శనివారం రాత్రికి 305 టిఎంసిల నిల్వ ఉంది. పులిచింతల గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 45.77 టిఎంసిలు కాగా ప్రస్తుతం 40 టిఎంసిల నీటి నిల్వ ఉంది. శ్రీశైలంకు ఎగువ నుంచి వరద ప్రవాహం కొనసాగుతోంది. శ్రీశైలంలో 215 టిఎంసీల నీటి నిల్వ ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 200 టిఎంసిల నిల్వ ఉంది. బుగ్గవాగులో 3.46 టిఎంసిలకు గాను 2.97 టిఎంసిల నిల్వ ఉంది. ప్రకాశం బ్యారేజి వద్ద 3.07 టిఎంసిల నీటి నిల్వ ఉండాల్సి ఉండగా ప్రస్తుతం ఇదే స్థాయిలో నీటి నిల్వ ఉంది. ఈ నిల్వ గత నెల రోజులుగా కొనసాగుతోంది. దీంతో ప్రకాశం బ్యారేజికి ఎగువ నుంచి వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు. జిల్లాలో జలాశయాలకు నీటి నిల్వలు భారీగా పెరగడం, ఎగువ నుంచి ప్రవాహాలు కొనసాగడం వల్ల పంట కాల్వలకు నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. మొత్తంగా ఈ ఏడాది జులై చివరి వారంలోనే జలాశయాలన్నీ నిండిపోయి నీటిని దిగువకు విడుదల చేయడం వల్ల ఈ ఏడాది నీటి ఎద్దడి తొలగిపోయింది. దాదాపు 40 రోజులు పాటు ఖరీఫ్ సాగు ఆలస్యం అయినా ప్రస్తుతం వస్తున్న జల ప్రవాహం, ఇటీవల కురిసిన వర్షాలతో కలిపి సాగుకు సానుకూల పరిస్థితులు పెరిగాయి.

ఉర్దూపై శ్రద్ధ ఏది?

డైట్ కాలేజిలో అధ్యాపకుల నియామకంలో తాత్సారం

కుంటుపడుతున్న బోధన

బోయపాలెం డైట్ కాలేజి

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్‌లో ద్వితీయ అధికార భాష ఉర్దూ మాట్లాడే జనాభా ఎక్కువగా ఉన్న జిల్లాలలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఒకటి. ఇటువంటి జిల్లాలో ఉర్దూ ఉపాధ్యాయ శిక్షణ ప్రశ్నార్థకంగా మారింది. పాఠశాలలకు ఉపాధ్యాయుల్ని అందించే బోయపాలెం డైట్ కాలేజిలో ఉర్దూ శిక్షణ అభ్యర్థులకు అధ్యాపకులు లేక బోధన కుంటు పడుతుంది. ఉన్న వారు పదవులు తీసుకొని బోధనకు దూరమైతే, కొత్తవారి నియామకంలోనూ జాప్యం జరుగుతుంది. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్‌లో ఉర్దూ మాధ్యంలో చదివే వారి సంఖ్య కూడా తగ్గే ప్రమాదం ఉంది. విద్యార్థులు పాఠశాల స్థాయిలో 1 నుండి 10వ తరగతి వరకూ ఉర్దూ మీడియంలో విద్యను అభ్యసించి, తర్వాత ఇంటర్ నుండి మొదటి లాంగ్వేజ్‌గా ఉర్దూను ఎంపిక చేసుకుంటారు. బోయపాలెంలోని డైట్ కాలేజిలో ప్రతి సంవత్సరము ఉర్దూ మీడియం విద్యార్థులు టిటిసి కోర్సు పూర్తి చేయడానికి చేరతారు. కోర్సు పూర్తి అయిన వారు డిఎస్సీ పరీక్షలు రాసి, ఎస్‌జిటి ఉపాధ్యాయులుగా ఎంపికై పాఠశాలల్లో బోధన చేస్తారు. అంతటి కీలకమైన కళాశాలలో అధ్యాపకుల నియామకం చేపట్టకపోవటం ఉర్దూ విద్యను నిర్లక్ష్యం చేయటమే. డైట్ కాలేజిలో ఉర్దూ మీడియం టిసిసి అభ్యర్థులకు బోధించడానికి ఆర్థిక శాఖ అనుమతి ఉన్న జూనియర్ లెక్చరర్ పోస్టులు ఐదు ఉన్నాయి.కానీ చాలాకాలంగా వీటిని భర్తీ చేయట్లేదు. కానీ చాలాకాలంగా వాటిని భర్తీ చేయట్లేదు. దీంతో ఆయా పోస్టులు డిప్యూటేషన్ విధానంలో స్కూల్ అసిస్టెంట్లని నియమించి బోధన చేయిస్తున్నారు.రెగ్యులర్ విధానంలో ఒక్క లెక్చరర్ మాత్రమే ఉండగా, అతను కూడా డిప్యూటీ డిఇఒ పోస్టు తీసుకొని బోధనకు దూరంగా ఉన్నారు. ఈవిద్యా

2లో

నరసరావుపేటలో లాటరీ ద్వారా బార్ల లైసెన్సుల ఎంపిక చేస్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్

లాటరీ ద్వారా లైసెన్సులు

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి, పల్నాడు జిల్లా

జిల్లాలో మద్యం విక్రయాల్లో భాగంగా బార్లకు లాటరీ ప్రక్రియ ద్వారా శనివారం లైసెన్సులను ఖరారు చేశారు. జిల్లా కలెక్టరేట్ లోని శంకరన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ, డిఆర్ఓ ఖాజావలి ఆధ్వర్యంలో లైసెన్సుల కోసం దరఖాస్తు చేసిన వారి పేర్లతో లాటరీ నిర్వహించారు. గుంటూరు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే శ్రీనివాసులు ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈనెల 18 తారీకు నుండి గుంటూరు జిల్లాలో ఓపెన్ క్యాటగిరిలో 110 బార్లకు, గౌడ, గౌడ్ సామాజిక వర్గాలకి 10 బార్లకు దరఖాస్తుల ఆహ్వానించారు. గౌడ, గౌడ్ సామాజివర్గంలో సంబంధించిన 10 బార్లకు 73 దరఖాస్తులు వచ్చాయి. ఓపెన్ క్యాటగిరిలో 110 బార్ల కాను 171 దరఖాస్తు వచ్చాయి, అందులో కేవలం 42 బార్లకు మాత్రమే లాటరీ నిర్వహించేందుకు అర్హత పొందాయి. అర్హత పొందిన ఓపెన్ క్యాటగిరి లో ఉన్న 42 బార్లకు, గౌడ సామాజిక వర్గానికి చెందిన 10 బార్లకు లాటరీ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న వారంతా హాజరయ్యారు. జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో దరఖాస్తుదారులందరిని పేరుపేరునా పిలిపించి, వారందరి సమక్షంలోనే లాటరీ ప్రక్రియ నిర్వహించారు. వారు చూస్తుండగానే, వారి సమక్షంలో డబ్బాలో నంబర్లు వేసి వాటిని పైకి కిందికి కలగలుపు చేసి తర్వాత స్వయంగా జాయింట్ కలెక్టర్ ఒకటి,రెండు, మూడు టోకెలను తీశారు. మొదట వచ్చిన టోకెన్

2లో

సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు ఆర్‌వోబీల నిర్మాణం

కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు ఆర్‌వోబిల నిర్మాణం వేగంగా నిర్మించేందుకు వివిధ శాఖల మధ్య సమన్వయం మరింత పెరగాలని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలో జరుగుతున్న చేపట్టాల్సిన రైల్వే ప్రాజెక్టులపై సంబంధిత అధికారులతో శనివారం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రాంతాల్లో చేపట్టిన ఆర్‌వోబిల నిర్మాణంపై ఎప్పటికప్పుడు అధికారులతో చర్చిస్తున్నామని తెలిపారు. రైల్లే, గృహ నిర్మాణ ప్రాజెక్టులలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. శంకర్ విలాస్ ఆర్‌వోబి నిర్మాణంలో పెండింగ్లో ఉన్న పనులను వేగవంతం చేయాలన్నారు. గుంటూరు - నంబూరు - నల్లపాడు - బండారుపల్లి, పలకలూరు ఆర్వో బీలు కూడా టెండర్ దశ పూర్తి చేసుకోగా శంకుస్థాపనలకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. మంగళగిరి - నిడమర్రు నిర్మాణానికి సంబంధించి ఉన్న ఇబ్బందులను కూడా పరిష్కరించే దిశగా

2లో

ఎరువుల దుకాణాల్లో జిల్లా కలెక్టర్, ఎస్.పి తనిఖీలు

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో రైతులకు ఖరీఫ్, రబీ సీజన్‌లకు సంబంధించి కావాల్సిన ఎరువులు అవసరం మేరకు నిల్వలు అందుబాటులో ఉంచామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో శనివారం ఎస్.పి కె.శ్రీనివాసరావుతో కలిసి ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎరువులు అధిక ధరలకు విక్రయించినా, నిల్వలు బ్లాక్ చేసినా దుకాణాల లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. శ్రీనివాస తిరుమల దుకాణాలలో స్టాక్ రిజిస్టర్, భౌతిక నిల్వలు తనిఖీ చేయగా యూరియా భౌతిక నిల్వలు వ్యత్యాసం ఉన్న నేపథ్యంలో 108 బస్తాల యూరియా అమ్మకాలు నిలుపుదల చేశారు. దుకాణంలో ఉన్న ఎరువుల నిల్వలు, పరిమాణం, అమ్మకపు ధరలు తప్పనిసరిగా దుకాణంలో రైతులకు కనపడేలా ప్రదర్శించాలన్నారు. ఇ-పోస్ ద్వారానే ఎరువులు విక్రయించాలని లాట్ నెంబర్, ఫోన్ నెంబర్, రైతు అడ్రస్ తప్పనిసరిగా బిల్లుపై నమోదు చేయాలన్నారు. ఎరువులను అధిక ధరలకు విక్రయించిన, ఇతర రాష్ట్రాలకు

2లో

మంగళగిరికి రెండు డైరెక్టర్ల పదవులు

ప్రజాశక్తి మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్‌పర్సన్ ఆరుద్ర భూలక్ష్మి నియమించారు. ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా గుద్దంటి నాగేశ్వరరావు నియమించారు. ఈ మేరకు శనివారం రాత్రి ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేసింది.

నేడు అవగాహన ఆధ్వర్యంలో నేత్ర, దంత వ్యాధులపై ఆరోగ్య సభ

ప్రజాశక్తి-గుంటూరు

అవగాహన ఆధ్వర్యంలో నేడు ఉదయం 11 గంటలకు స్థానిక అరండల్‌పేట 15/1లోని సంస్థ కార్యాలయంలో నేత్ర వ్యాధులపై ఆరోగ్య సభ నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఆరోగ్య సభలో శంకర్ ఐ హాస్పిటల్ నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ శ్వేత, సీనియర్ దంత వైద్యులు డాక్టర్ కొండా ప్రత్యూష ప్రధాన వక్తలుగా పాల్గొని ప్రసంగిస్తారన్నారు. డాక్టర్ శ్వేత కంటి శుక్లాలు, నీటికాసులు, రెటీనా గురించి, డాక్టర్ ప్రత్యూష రూట్ కెనాల్, పిప్పి పళ్ళు, వంకర పళ్ళు, నోటి దుర్వాసన, చిగుళ్ళ సమస్యలు, ఇంప్లాంట్స్ ద్వారా నాణ్యమైన పళ్ళు తదితర అంశాల గురించి వివరిస్తారన్నారు. ఆరోగ్యాభిలాషులందరూ ఈ ఆరోగ్య సభకు హాజరు కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

సాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద

26 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

586.70 అడుగుల వద్ద జలాశయం నీటిమట్టం

శ్రీశైలం జలాశయం నుండి 2,50,731క్యూసెక్కుల ఇన్ ఫ్లో

ప్రజాశక్తి - విపి సౌత్

ఎగువ కృష్ణానది పరి వాహక ప్రాంతాలనుండి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. శ్రీశైలం జలాశయంకు 2,52,567 క్యూస్సెక్కుల వరద ప్రవాహం కొనసాగుతుండటంతో 6 క్రష్ట్ గేట్లను 10 అడుగులు మరియ జలవిద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 2,50,731 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న నాగార్జునసాగర్ రిజర్వాయర్ కు విడుదల చేస్తున్నారు.దీనితో నాగార్జునసాగర్ డ్యామ్ 26క్రష్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 2,01,604 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

నాగార్జునసాగర్ డ్యామ్ సమాచారం

నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 586.70 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 303.9495 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,617 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 8529 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 4881 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా 300క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుండి వచ్చిన నీటిని వచ్చినట్లు మొత్తం 2,50,731 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

పులిచింతలకు 2,31,889 క్యూసెక్కుల నీరు విడుదల

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని సత్రశాల వద్ద కష్ణనదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టైల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు చెందిన 20 రేడియల్ క్రస్ట్ గేట్లకు గాను 15 గేట్లను మూడు మీటర్ల మేర ఒక గేటును ఒక మీటర్ మేర ఎత్తి 2,31899 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న పులిచింతలకు విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు ఎస్ ఈ కే.వెంకటరమణ తెలిపారు ఎగువన ఉన్న నాగార్జునసాగర్ నుంచి 2,35,117 క్యూసెక్కుల నీరు రిజర్వాయర్ కు వస్తుందన్నారు రిజర్వాయర్లో 6.4550 టీఎంసీలు నీరు ఉందని విద్యుత్ ఉత్పత్తి ఆపివేశామన్నారు.

ఉర్దూపై శ్రద్ధ ఏది?

(మొదటి పేజీ తరువాయి)

సంవత్సరం కూడా పదిమందికిపైగా విద్యార్థులు ప్రథమ సంవత్సరంలో చేరగా, ముగ్గురు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ముగ్గురితో కలిపి మొత్తం 13 మందికిపైగా ఉర్దూ మీడియం విద్యార్థులు టిటిసిలో ఉన్నారు. వారికి జులై 25వ తేదీ నుండి తరగతులు ప్రారంభం అయ్యాయి. అయితే ఉర్దూ అభ్యర్థులకు విద్యాబోధన చేయడానికి ఉర్దూ జూనియర్ లెక్చరర్లను ఇంత వరకూ భర్తీ చేయటం శోచనీయం. ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో ఉర్దూ మీడియం అధ్యాపకులు లేకుండా ఉర్దూ బోధించే ఉపాధ్యాయులు ఎలా తయారవుతారు. పునాదిగా ఉన్న శిక్షణలో ఉర్దూ ఉపాధ్యాయులు లేకుండా చేయడం వల్ల రాబోయే తరాలకు ఉర్దూ విద్య దూరం అయ్యే ప్రమాదం ఉంది. కావున డైట్ కాలేజిలో ఉర్దూ అధ్యాపకులను నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

లాటరీ ద్వారా లైసెన్సులు

(మొదటి పేజీ తరువాయి)

దారుడు కి బార్ లైసెన్స్ పొందినట్లుగా ఎంపిక చేశారు. అతని వద్ద ధరావత్ ఫీజు కట్టించుకొని బార్ ను కేటాయిస్తూ లైసెన్స్ మంజూరు చేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 52 బార్లకు లైసెన్సులు జారీ చేసినట్లు అధికారుల పేర్కొన్నారు. మద్యం బార్లకు పెద్ద ఎత్తున మహిళలు కూడా దరఖాస్తు చేశారు. తమ భర్తలతో కలిసి వచ్చి లాటరీ ప్రక్రియ లో పాల్గొనటం విశేషం. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారిని అరుణ కుమారి, ఏ ఈ ఎస్ మారయ్య బాబు, ఎక్సైజ్ సిఐలు లత, యశోదరదేవి, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఇప్పటివరకు దరఖాస్తులు రాని 68 బార్లకు రీనోటిఫికేషన్ త్వరలో ఇవ్వనున్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్నా 68 బార్లకు త్వరలో రీనోటిఫికేషన్ ఇవ్వనన్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. మొత్తం ఓపెన్ క్యాటగిరిలో 110 బార్లు ఉండగా అందులో కేవలం 42 బార్లకే వచ్చిన దరఖాస్తులలో అర్హత సాధించాయి. గుంటూరు జిల్లాలో మిగిలిన 68 బార్లకు మరల దరఖాస్తుల ఆహ్వానించేందుకు త్వరలో రీనోటిఫికేషన్ ఇవ్వన్నట్లు అధికారులు తెలిపారు.

పల్నాడు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ శాఖ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలో 2025-28 3 ఏళ్ల కాలపరిమితిలో 49 బార్లకు దరఖాస్తులు ఆహ్వానించగా వీటిలో 18 బార్లకు 73 దరఖాస్తులు అందాయి. శనివారం జిల్లా కలెక్టర్ కలెక్టర్ పి.అరుణ్ బాబు దరఖాస్తులు దారుల సమక్షంలో లాటరీ పద్ధతిలో పారదర్శకంగా అభ్యర్థులకు షాపులను కేటాయించారు. పల్నాడు జిల్లాలో గల గీత కార్మికులకు 5 బార్లకు 22 దరఖాస్తులు రాగా గీత కార్మికుల బార్లను కూడా జిల్లా కలెక్టర్ సమక్షంలో లాటరీ పద్ధతి ద్వారా అభ్యర్థులకు బార్లను కేటాయించారు. జరిగినది. మిగిలిన బార్లకు ప్రభుత్వ ఆదేశాల మేరకు తిరిగి నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇఎస్ కె. మణికంఠ, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ రవీంద్ర, స్టేషను, హౌస్ ఆఫీసర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు ఆర్‌వోబీల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకున్నామన్నారు. శ్యామల నగర్, సంజీవయ్య నగర్ పనులపై అధికారులతో రివ్యూ చేసి పలు అంశాలపై స్పష్టమైన వివరాలు అడిగి తెలుసుకున్నామన్నారు. పెదకాకాని గేటు వద్ద ఆర్‌వోబి ఏర్పాటుకు స్థానికంగా కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నారు. కొన్ని ప్రత్యేకమైన చర్యలు తీసుకొని ఆ నిర్మాణానికి చర్య తీసుకుంటామని తెలిపారు. స్థానికంగా కొన్ని ఆక్రమణలను తొలగించాల్సి ఉందన్నారు. న్యూ గుంటూరు రైల్వే స్టేషన్ ను రూ.5 కోట్లతో ఆధునీకరించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎన్‌టిఆర్ గృహ వసతి, టిడ్కో ఇళ్లు, జగనన్న కాలనీల్లో చేపట్టిన నిర్మాణాలపై సమీక్ష చేశారు. టిడ్కో ఇళ్లతో పాటు జగనన్న కాలనీల్లో లబ్ధిదారులు ఉండేందుకు ఇష్టపడటం లేదన్నారు. ఊరికి దూరంగా నిర్మాణాలు చేయడం వల్ల గుంటూరులో నివశిస్తున్న వారు వెళ్లడం లేదన్నారు. రవాణా మార్గాలు, మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల ఏ ఒక్కరు అక్కడికి వెళ్ళడానికి ఇష్టపడటం లేదని లబ్ధిదారులతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రజలకు కావలసిన సౌకర్యాలు ఏర్పాట్ల పై అధికారులతో చర్చించారు. ఇళ్ల పట్టాలకు సంబంధించి రెగ్యులరైజేషన్ పై కూడా త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. పలు చోట్ల అభ్యంతరాలు ఉన్నాయన్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నశీర్ అహ్మద్ మాట్లాడుతూ రైల్వే లైన్ల నిర్మాణం, ఆర్‌వోబిల వద్ద ఇళ్లు కోల్పోయే వారికి ప్రత్యామ్నాయం చూపాలన్నారు. మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు (నాని), కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి . ఎమ్మెల్సీ ఏసు రత్నం, డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, రైల్వే డిఆర్ఎం సుదేశ్న సేన్, గతి - శక్తి డిప్యూటీ చీఫ్ ఇంజినీరు నోయల్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

అమ్మకం జరిపితే సంబంధిత డీలర్ పై ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకొనడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ కె.మధులత, తహసిల్దార్ కె.గోపాలరావు, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ కె.చంద్రశేఖర్, ఏఓ సిహెచ్ ఆదినారాయణ, మండల వ్యవసాయ అధికారి ఐ.శాంతి తదితరులు పాల్గొన్నారు

నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి గుంటూరు

గుంటూరు నగరంలో వాయు కాలుష్యం నియంత్రణకు జిఎంసి ప్రణాళికాబద్ధంగా ఎండ్ టు ఎండ్ రోడ్ల నిర్మాణం, మిషన్ గ్రీన్ గుంటూరు ద్వారా పచ్చదనం పెంపు వంటి చర్యలు తీసుకుంటుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో నేషనల్ ఎయిర్ క్లీన్ ప్రోగ్రాం (ఎన్.క్యాప్)లో భాగంగా నగరంలో చేపట్టాల్సిన అంశాలపై వివిధ శాఖల అధికారులతో కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వాయు కాలుష్యం తగ్గించి, ఆహ్లాదకరమైన

మాట్లాడుతున్న నగర కమిషనర్

వాతావరణాన్ని ప్రజలకు అందించటానికి మిషన్ గ్రీన్ గుంటూరులో భాగంగా దశల వారీగా 5 లక్షల మొక్కలు నాటేలా కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. కొత్తగా చేపట్టే రోడ్లను ఎండ్ టు ఎండ్ ఏర్పాటు చేస్తున్నామని, నగర పరిధిలోని ఆర్అండ్‌బి రోడ్లను కూడా జిఎంసికి కేటాయించాలని కౌన్సిల్లో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపామన్నారు. తద్వారా ప్రధాన రోడ్లలో కాలుష్య నియంత్రణ చర్యలు పటిష్టంగా చేపట్టడానికి వీలు కల్గుతుందన్నారు. ప్రొఫెసర్ బాల ప్రసాద్ సూచనల మేరకు రానున్న కాలంలో గుంటూరు నగరాన్ని కాలుష్య రహిత వాతావరణ నగరంగా తీర్చిదిద్దుకోవడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో జిఎంసి ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ప్రొఫెసర్ బాలప్రసాద్(ఆంధ్రా యూనివర్సిటీ), డిఎఫ్ఓ హిమశైలజ, జిల్లా పరిశ్రమల శాఖ డిడి మధుసూధన్ రెడ్డి, ఇంచార్జి డిఎస్ఓ కె.శ్రీనివాస్, ఆర్టీఓ కే.శ్రీహరి, ఏఓ సునీల్ కుమార్, ఏపిపిసిబి అనలిస్ట్ వెంకటేశ్వరరావు, కన్సల్టెంట్ కోమలి పాల్గన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

నిరుపేదలకు స్మార్ట్ కార్డుల ద్వారా పారదర్శకంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయబోతున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గానికి మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డులను శనివారంస్థానిక తూర్పు శాసనసభ్యులు నజీర్ కార్యాలయంలో కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గానికి 99, 061 స్మార్ట్ కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. వీటిని రేషన్ దుకాణాల వద్ద డీలర్లు, సచివాల సిబ్బంది ఆధ్వర్యంలో పంపిణీ చేయబోతున్నామని వెల్లడించారు. స్మార్ట్ కార్డుల ద్వారా నిత్యావసర పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టబోతున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే నిరుపేదలకు రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలకు రేషన్ కార్డులు తప్పనిసరైన నేపథ్యంలో ఈ కార్డుల పంపిణీ ద్వారా నిరుపేదలకు మేలు జరగబోతుందని పేర్కొన్నారు. గుంటూరు ఈస్ట్ తహసీల్దార్ సుభాని, సివిల్ సప్లై డీటీ భాస్కర్ పాల్గొన్నారు.

కమిషనర్ పదవీ విరమణ అభినందన సభ

ప్రజాశక్తి తెనాలి

మున్సిపల్ కమిషనర్ వి.ఎం లక్ష్మీపతిరావు పదవీ విరమణ అభినందన సభ కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న లక్ష్మీపతిరావు ఈనెల 31న పదవీ విరమణ చేయాల్సి ఉంది. అయితే 31 ఆదివారం కావడంతో ఆంధ్ర పారిస్ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన సభలో ఆయన సేవలను పలువురు అధికారులు కొనియాడారు. తెనాలి పురపాలక సంఘంలో వివిధ హోదాలలో పనిచేసిన ఆయన చివరిగా కమిషనర్ గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ పదవీ విరమణ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, మెప్మా, ప్రజారోగ్యం తదితర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వర్సిటీని సందర్శించిన ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్

ప్రజాశక్తి -ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాన్ని ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన హిస్టరీ విభాగం ప్రొఫెసర్ ఆచార్య రతన్ లాల్ శనివారం సందర్శించారు. గుంటూరు పర్యటనలో భాగంగా ఆయన వర్సిటీకి వచ్చి వర్సిటీలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆదివారం గుంటూరులో జాషువా విజ్ఞాన కేంద్రంలో జరగనున్న రాజ్యాంగం సామాజిక న్యాయం అనే సదస్సు లో పాల్గొననున్నారు. ఈ క్రమంలో రాజ్యాంగం సామాజిక న్యాయం సదస్సుకు వర్సిటీ నుంచి విద్యార్థులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఆచార్య రతన్ లాల్ వెంట డాక్టర్ ఆల వెంకటేశ్వర్లు, పూలే అధ్యయన కేంద్రం ప్రోగ్రామర్ డాక్టర్ కోటి యాదవ్, పరిశోధకులు తోట శివరాం, కుటుంబరావు, బీసీ ఎస్ఎఫ్ నాయకులు గణేష్, వీరాంజనేయులు సతీష్, రామకష్ణ, కళ్యాణ్, వర్సిటీ కష్ణ సింహ దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు కొలికపూడి కోటేశ్వరరావు, పరిశోధకులు పాల్గొన్నారు.

విద్యార్థులలో ప్రతిభను వెలికి తీయాలి

సుమన్ కంపెనీ వ్యవస్థాపకులు సాయి కిరణ్

ప్రజాశక్తి ం.మేడికొండూరు

మేడికొండూరు సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్రస్థాయిలో నాసా ఇంటర్నేషనల్ స్పేస్ యాప్స్ ఛాలెంజర్స్ 24 గంటల హ్యాక్‌థాన్ రెండు రోజుల కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపాల్ డి సంజయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుమన్ కంపెనీ వ్యవస్థాపకులు సాయి కిరణ్ మాట్లాడారు. విద్యార్థులలో సృజనాత్మక నైపుణ్యాన్ని, అంతర్గతంగా ఉన్న ప్రతిభను వెలికి తీయాలని అన్నారు.తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో నిర్వహించిన కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్లో కూడా ప్రారంభించారు తెలియజేశారు . కార్యక్రమానికి కళాశాల డీన్ కోట శ్రీనివాస్ , వైస్ ప్రిన్సిపాల్ శ్రీహరి, డేటా సైన్స్ హెచ్ ఓ డి భవాని , ఎ ఐ ఎం ఎల్ హెచ్ ఓ డి రాము ,కో కన్వీనర్ కోటేశ్వరరావు గాయత్రి , టోనీ రోడ్స్, బోధన మరియు బోధ నేతర సిబ్బంది కళాశాల ఏవో సీతారామయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - అమరావతి

మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

నెమలికల్లు గ్రామానికి చెందిన షేక్ సుభాని తన భార్య భాజీత్‌బి అనారోగ్య కారణంగా చికిత్స నిమిత్తం రెండు రోజులుగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంటున్నారు. శనివారం సాయంకాలం నది వద్దకు వచ్చిన సుభాని స్నానం చేసి వస్తానని నదిలోకి వెళ్లి తిరిగి రాలేదని ఆమె భార్య కన్నీటి పర్యంతమయ్యారు. పోలీసుల పర్య వేక్షణలో గజ ఈతగాళ్ల నదిలోకి వెళ్లి వలల సాయంతో మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు. పోస్టుమార్టమ్ అనంతరం మృతదేహాన్ని ఇస్తామని పోలీసులు కుటుంబ సభ్యులకు తెలిపారు.

రైతులకు కిసాన్ డ్రోన్ అందజేత

ప్రజాశక్తి - చేబ్రోలు

పొన్నూరు నియోజక రైతులకు కిసాన్ డ్రోన్‌ను ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అందజేశారు. వ్యవసాయ యాంత్రీకరణ, నూతన సాంకేతికత అందిపుచ్చుకునేందుకు యువ రైతులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులకు సమయాన్ని, ఖర్చులను తగ్గించేందుకు ప్రభుత్వం చూపుతున్న చొరవ, ప్రోత్సాహాన్ని రైతులు, యువ రైతులు ఉపయోగించు కోవాలని కోరారు. రూ.9.80 లక్షల విలువైన వ్యవసాయ డ్రోన్‌ను బ్యాంకు రుణ సదుపాయం ద్వారా శేకూరు గ్రామ జిపికె కిసాన్ డ్రోన్ సి.హెచ్.సి గ్రూప్- శేకూరు, గమిడి సుశీల ఆమె గ్రూప్ సభ్యులకు వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నాయకులతో కలసి అందించారు. ప్రభుత్వం తలపెట్టిన వ్యవసాయ యాంత్రీకరణలో బాగస్వామ్యమై నూతన సాంకేతికను అందిపుచ్చుకునేందుకు ముందుకు వచ్చిన యువరైతుల బృందానికి అభినందనలు తెలిపారు. రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శివశక్తి ఫౌండేషన్ సేవలు మరువరానివి

ప్రజాశక్తి - వినుకొండ

పేదల కంటి వైద్యానికి శంకర్ కంటి ఆస్పత్రితో కలసి శివశక్తి ఫౌండేషన్ తరపున అందిస్తున్న సేవలు మరువరానివని చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. 28 ఏళ్లుగా పేదలకు కంటి ఆపరేషన్లు, విద్యార్థులకు ఉపకార వేతనాల రూపంలో ఎన్నో విధాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వినుకొండలోని గంగినేని కల్యాణ మండపంలో శనివారం శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కంటి శుక్లాల శస్త్రచికిత్స చేయించుకున్న వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్ల పంపిణీ చేశారు.

శరవేగంగా ఎఐఎస్ అధికారుల బంగ్లా నిర్మాణ పనులు

పనుల్లో నిమగ్నమైన కార్మికులు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలో కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల బంగ్లాల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రాయపూడి లోని ఐఎ ఎస్,ఐపిఎస్ అధికారుల నివాస భవనాల వద్ద రూ429.23 కోట్ల వ్యయంతో జి ప్లస్ 1 పద్ధతిలో 105 బంగ్లా నిర్మాణం జరుగుతోంది. ఇటీవల కురిసిన భారీవర్షాల లోనూ నిర్మాణ పనులు ఎలాంటి అవాంతరాలు లేకుండా సాగాయి. నిర్మాణ ప్రాంతం, పరిసరాలలోకి నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పనులకు ఎలాంటి ఇబ్బందులూ ఎదురు కాలేదు. కొన్ని బంగ్లాల పైఅంతస్తు స్లాబ్ పనులు పూర్తవగా, మరికొన్ని వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. కెఎంవి నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నాయి.

వినాయక నిమజ్జనంలో అపశ్రుతి

బాణసంచా ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం రాయ పూడిలో శనివారం వినాయక విగ్రహ నిమజ్జన ఊరేగింపులో అపశ్రుతి చోటుచేసుకుంది. బాణసంచా కాల్చే సమయంలో జరిగిన ప్రమాదంలో కురగంటి పేరయ్య అనే వృద్ధుడు తీవ్రంగా గాయ పడ్డాడు. ఆయనను తుళ్లూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్యాధికారి డి.శ్రీనివాస్ ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన చికిత్స నిమిత్తం 108 వాహనంలో విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. 40 శాతం మేర కాలిన గాయాలయ్యాయని ఆయన చెప్పారు. వినాయక విగ్రహాన్ని ట్రాక్టర్‌పై ఊరేగింపుగా తీసుకెళ్తూ విద్యుత్ భవనం సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డులో సీమ టపాకాయలు (క్రాకర్) కాల్చడంతో ప్రమాదం జరిగింది. మండుతున్న సీమ టపాకాయలు రోడ్డ పక్కన ఉన్న ఆటోలో పడి అందులో ఉంచిన కాకర్స్‌కు అంటుకొని మంటలు రేగాయి. ఆసమయంలోఆటోను ఆనుకొని నిలబడి ఉన్న పేరయ్య గాయ పడ్డాడని స్థానికులు చెప్పారు. ఈ ప్రమాదంలో ఆటో కొంతమేర దెబ్బతింది.

రోడ్లను పూర్తిగా శుభ్రం చేయండి

ప్రజాశక్తి - గుంటూరు

నగరంలోని ప్రధాన రోడ్ల వెంబడి స్వీపింగ్ క్రమపద్ధతిలో రోడ్, డివైడర్ వెంబడి శుభ్రం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులు, శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. శనివారం జిటి రోడ్, నల్లపాడు, జేకేసి కాలేజీ రోడ్ ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రధాన రోడ్లతో పాటు సెంట్రల్ డివైడర్ వెంబడి కూడా శుభ్రం చేయాలన్నారు. రోడ్ల పక్కన డెబ్రిస్ ఉండకుండా పారిశుధ్య పనులు మెరుగ్గా జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. వేసవిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాల పందిరులు తొలగించాలని సూచించారు. పర్యటనలో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

జిటి రోడ్డులో పర్యటించిన కమిషనర్ పులి శ్రీనివాసులు

ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని రేవేంద్రపాడు గ్రామానికి చెందిన విద్యార్థి షేక్ ఇమ్రాన్ (13) స్నేహితులతో కలసి ఈతకు వెళ్లి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. నాగుర్ బాషా, ఆషా దంపతులకు ఇద్దరు కుమారులు. ఇమ్రాన్ పెద్దవాడు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. ఉదయం పాఠశాల కు వెళ్లాడు. మధ్యాహ్నం నుండి కాంప్లెక్స్ మీటింగ్ కారణంగా పాఠశాలకు సెలవు ప్రకటించడంతో ఇంటికి వచ్చి భోజనం చేసి తమ్ముడు ఇర్ఫాన్, మరో ఇద్దరు స్నేహితులతో సమీపంలో ఉన్న డెల్టా ప్రధాన కాలువ బకింగ్ హామ్ కెనాల్ లో ఈతకు వెళ్లాడు. అందరికన్నా ముందు ఇమ్రాన్ నీటిలో దిగి మునిగిపోయాడు. కంగారు పడిన తమ్ముడు ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు ఈ విషయం తెలిపాడు. కుటుంబ సభ్యులు స్థానికులతో కలిసి నీటిలో గాలించగా సమీపంలోని ముళ్ల కంపలో ఇరుక్కొని ఉన్నాడు. కొన ఊపిరితో ఉన్న అతనిని బయటకు లాగి హుటాహుటిన మంగళగిరి ఎన్నారై ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు సకాలంలో స్పందించినప్పటికీ ఫలితం లేకపోయింది. పోలీసుల వారి నిబంధనల ప్రకారం ఆదివారం తప్పనిసరిగా పోస్టుమార్టం చేయాలనటంతో మృతదేహానికి అంత్యక్రియలు జరపలేదు. ఆదివారం పోస్టుమార్టం అనంతరం అంత్యక్రియలు జరుపుతామని కుటుంబ సభ్యులు తెలిపారు. అకస్మాత్తుగా జరిగిన ఈ సంఘటనతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

షేక్ ఇమ్రాన్

నిరక్షరాస్యుల్ని అక్షరాస్యులుగా చేయాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

నిరక్షరాశ్యులని అక్షరాసులుగా తయారు చేయడమే ఉల్లాస్ ప్రోగ్రాం యొక్క లక్ష్యమని పెదకూరపాడు ఎంపీడీవో సోమయాజులు తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథక క్షేత్ర సహాయకులకు, డ్వాక్రా సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2520 మంది నిరక్షరాశులను గుర్తించినట్లు తెలిపారు. వారందరినీ అక్షరాస్యులుగా చేయవలసిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య కోఆర్డినేటర్, ఏపీఎం, ఏపీఎం, వారి సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యం అందక వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తుళ్లూరు

సకాలంలో వైద్యం అందక వ్యక్తి మృతి చెందాడని మృతుని బంధువులు తెలిపారు. మండలంలోని శాఖమూరు గ్రామానికి చెందిన పుసులూరి మురళి (58) కొద్దిరోజులుగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్నారు. శుక్రవారం అర్ధరాత్రి దాటాక నోటిలోంచి రక్తం వస్తుండటంతో కుటుంబ సభ్యులు తుళ్లూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మురళిని తీసుకెళ్లారు. ఆసుపత్రిలో ఎఎన్ఎం మాత్రమే ఉండటం, ఆక్సిజన్ పనిచేయడం లేదని తెలపడంతో వెంటనే బంధువులు అతనిని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించే క్రమంలో మృతి చెందాడు.

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో...

IA No;141/2025 IN OS 29/2011

Between;

కటికల శివప్రసాద్ స్పెషల్ రి బై స్పెషల్ పవర్ అటార్నీ ఏనుగుల సాంబశివరావు ...వాది

V/S

జి.వాసవి ఉషా కుమారి రి బై GPA హోల్డరు శీతాలపు మధు ప్రసాద్ మరియు వగైరాలు ....ప్రతివాదులు

నోటీసు

To,

R3) చింతా కిరణ్ కుమార్ S/o నాగేశ్వరరావు ఫ్లాట్ నెం. 305, లక్ష్మీ హెూమ్స్, కేర్ పబ్లిక్ స్కూల్ పక్కన, రావిరెడ్డిపేట, నరసరావుపేట.

R4) గోనుగుంట్ల రవీంద్రనాథ్ S/o పేరనాదం, R/o No: 3-51, కాకాని గ్రామం, నరసరావుపేట మండలం.

పై నెంబరు దావాకు మీలో 4వ ప్రతివాదిని పార్టీగా చేర్చమని పిటిషన్ దాఖలు చేసి పిటిషనర్ మీకు శ్రీ కోర్టు వారి ద్వారా, రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను బుద్ధి పూర్వకముగా తీసుకోనందున శ్రీ కోర్టు వారు మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు పంపుటకు ఉత్తర్వులు ఇచ్చినందున మీరు శ్రీ పైకోర్టు వారి ఎదుట ది.8-09-2025 న ఉదయం 10:30 లకు స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల మీ పరోక్షమందు పై వ్యాజ్యమును శ్రీ కోర్టు వారు తీర్మానం చేయుదురని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా ది.8-09-2025

ఇట్లు

గొట్టిపాటి వెంకట సుబ్రహ్మణ్యం,
పిటిషన్ తరపు న్యాయవాది, నరసరావుపేట,
సెల్ నెం. 8309594090

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో...

IA No;142/2025 IN OS 29/2011

Between;

కటికల శివప్రసాద్ స్పెషల్ రి బై స్పెషల్ పవర్ అటార్నీ ఏనుగుల సాంబశివరావు ...వాది

V/S

జి.వాసవి ఉషా కుమారి రి బై GPA హోల్డరు శీతాలపు మధు ప్రసాద్ మరియు వగైరాలు ....ప్రతివాదులు

నోటీసు

To,

R3) చింతా కిరణ్ కుమార్ S/o నాగేశ్వరరావు ఫ్లాట్ నెం. 305, లక్ష్మీ హెూమ్స్, కేర్ పబ్లిక్ స్కూల్ పక్కన, రావిరెడ్డిపేట, నరసరావుపేట.

పిటిషనర్

పై నెంబరు దావాలో తన తరపున దస్తావేజును దాఖలు చేయుచు పై పిటిషన్ దాఖలు చేసి మీకు శ్రీ కోర్టు వారి ద్వారా, రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను బుద్ధి పూర్వకముగా తీసుకోనందున శ్రీ కోర్టు వారు మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు పంపుటకు ఉత్తర్వులు ఇచ్చినందున మీరు శ్రీ పైకోర్టు వారి ఎదుట ది.8-09-2025 న ఉదయం 10:30 లకు స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల మీ పరోక్షమందు పై వ్యాజ్యమును శ్రీ కోర్టు వారు తీర్మానం చేయుదురని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా ది.8-09-2025

ఇట్లు

గొట్టిపాటి వెంకట సుబ్రహ్మణ్యం,
పిటిషన్ తరపు న్యాయవాది, నరసరావుపేట,
సెల్ నెంబి 8309594090

మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఐ.ఎ.నెం.760/2019 ఓ.యస్.నెం.746/2019

బిట్వీన్:

రిహానా సుల్తానా ....పిటిషనరు/ వాది

మరియు

శృంగారపు రాజ్యలక్ష్మీ వగైరాలు ....రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు,

ఆర్-1/డి-1: శృంగారపు రాజ్య లక్ష్మి,భర్త.మహేష్,
ఆర్-2/డి-2 : రామిశెట్టి లక్ష్మి,భర్త.కృష్ణరాజు,
ఆర్-3/డి-3: బందారు శైలజ,భర్త.శ్యామ్ బాబు,
అందరి నివాసం.డోర్ నెం.15-15-130/ఎ, వెంకటేశ్వర కాలనీ, ఆర్.టి.సి.కాలనీ వెనుక, గుంటూరు.

పై నెంబరు ఒ .యస్.నెం.746/2019దావాలో ప్రతివాదులు మరియు సదరు దావాలోని ఐ.ఎ.నెం. 760/2019 పిటీషనులో రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు/నోటీసులు పంపినను ముట్టనందున మీకు సమన్లు/ నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.15-09-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనిచో సదరు దావా మరియు పిటీషన్ ను మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:15-09-2025

కడియాల శ్రీరాములు (శ్రీ రామ్),
వాది/ పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు.

పొన్నూరు పురపాలక సంఘము

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

ఆర్.సి.నెం.294/2025/ఇ1 **తేది. 30-08-2026**

పొన్నూరు పురపాలక సంఘ పరిధిలో క్రిటికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (CIIP) మరియు 15వ ఆర్థిక సంఘ నిధులతో వివిధ ప్రదేశములలో సి.సి రోడ్లు, గ్రీనరీ (పార్కులు) మరియు మంచి నీటి సరఫరాకు సంబంధించిన పనులు నిర్వహించుటకు అర్హత కలిగిన రిజిస్టర్ కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

పనుల సంఖ్య: 12

అంచనా. విలువ : రూ.3.05 కోట్లు

1. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేదీ మరియు సమయము:30-08-2025, మ॥ 2.00ల నుండి
2. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్‌నకు చివరి తేదీ మరియు సమయము : 06-09-2025, మ॥2.00ల వరకు,
3. టెండర్లు ఓపెనింగ్ తేదీ మరియు సమయము : 06-09-2025, మ॥ 2.30లకు,

మిగతా వివరములకు WWW.tender.apeprocurement.gov.in వెబ్‌సైట్ చూడగలరు.

సం/- కమీషనరు,
పొన్నూరు పురపాలక సంఘం.

నోటీసు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఓ.యస్. నెం. 806/2023

బిట్వీన్ :

Konakala Sumathi and others .... వాదులు

ఎదిరి

Pulivarthy Adam and others... ప్రతివాదులు

To,

D4 : Bathula Shakunthalamma @ Tirupathamma W/o Sagar Rao, Namburu Village, Pedakakani Mandal, Guntur dist.

D5 : Gettam Varadahanam W/o Chakrapani, Chirravvuru Village, Duggirala Mandal, Guntur District.

D10 : Sankuru Ratna Kumari, W/o Mariyadasu, Harijana Colony, Undavalli Village, Tadepalli Mandal, Guntur District.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను సమన్లు చేయించినను మీరు తీసుకొనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 16-9-2025 తేదికి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 16-9-2025

ఎం.శ్రీనాథ్‌రెడ్డి,
వాది తరపు అడ్వకేట్, తెనాలి.
సెల్ : 9885461238

అవగాహన కల్పిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి లావణ్య

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - నకరికల్లు

మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు అవగాహన కార్యక్రమం రూపెనగుంట్ల గ్రామంలో శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎన్. లావణ్య హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాలు, భార్యాభర్తల వివాదాలు, ఆస్తి తగాదాలు, రోడ్డు ప్రమాదాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్అసోసియేషన్ సెక్రటరీ రామినేనిప్రసాద్, తహశీల్దార్ పుల్లారావు, ఎస్సై సురేష్, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న యండమూరి వీరేంద్రనాథ్

ఇష్టంగా చదివితే ఉత్తమ ఫలితాలు

ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు యండమూరి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యార్థులు ఇష్టంతో చదివితే అద్భుతమైన ఫలితాలను సాధించవచ్చని ప్రముఖ నవలా రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు అయిన యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. నరసరావుపేట మండలంకోటప్పకొండ రోడ్డులోని ఎన్ఈసి కళాశాలలో బి.టెక్ మొదటి ఏడాది విద్యార్థులకు 28వ ఓరియెంటేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన యండమూరి మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్య సాధనకు ఏకాగ్రతను పెంపొందించుకోవాలన్నారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను ఎలా ఎదుర్కోవాలో వివరించారు. కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకటకోటేశ్వరావు, వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, సెక్రటరీ ఎం.రమేష్బాబు మాట్లాడారు. కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సునీల్, డీన్డాక్టర్ పి.హరికృష్ణ ప్రసాద్, డాక్టర్ పొన్నూరి లక్ష్మి, వివిధ విభాగాధిపతులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

మున్సిపల్ చైర్మన్ చల్లంచర్ల లక్ష్మి తులసి అధ్యక్షతన శనివారం జరిగిన సాధారణ, అత్యవసర మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ప్రశాంతంగా ముగిసింది. కౌన్సిల్ సమావేశం లో ముందుగా సాధారణ అజెండాలో 24, అత్యవసర అజెం డాలో మూడు మొత్తం 27అంశాలతో పొందుపరచిన వాటిని కౌన్సిల్లో ప్రవేశపెట్టారు. దానిపై ఎటువంటి చర్చ ను సభ్యులు లేవనేత్తక పోవటంతో ఏకగ్రీవంగా ఆమోదం పొందినట్లుగా భావించి సమావేశం ముగిసినట్లుగా ప్రకటించారు. సమావేశలో అధికార, ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ ఆనంద్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు .

విజయవాడ మార్గంలో రాకపోకలు నిలిపివేత

ప్రజాశక్తి - అమరావతి

భారీ వర్షాల కారణంగా అమరావతి నుంచి విజయ వాడ వెళ్లే రహదారికి రాకపోకలు నిలిపివేశారు. పెద్ద మద్దూరు వద్ద ఉన్న కొండవీటి వాగుకు వరద నీరు భారీగా చేరింది. దీనివల్ల ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం అమరావతి నుంచి విజయవాడకు నరుకుల పాడు ఎండ్రాయి చావుపాడు గ్రామాల మీదగా ప్రయాణించాలి వస్తోంది.

సైడు కాల్వల నిర్మాణం ఎప్పుడో...?

లింగంగుంట్ల దళితకాలనీలో సైడుకాల్వలు లేక రోడ్డపైకి వచ్చిన మురికి నీరు

ప్రజాశక్తి - పెదకూరపాడు

దళితులపై అమితమైన ప్రేమను కురిపిస్తారు. నిరంతరం వారి భజన చేస్తూ ఉంటారు. అభివృద్ధిలో అంతంత మాత్రమే. మండలంలోని పెదకూరపాడు, లింగంగుంట్ల దళితవాడలే అందుకు నిదర్శనం. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. దళితవాడలో సిమెంట్ రోడ్లు వేశారు. సైడ్ కాల్వలు నిర్మించకపోవడంతో మురికి నీరు రోడ్లపైకి వచ్చి నీరు నిల్వ ఉండి దుర్వాసన వస్తోంది. దోమలు వృద్ధి అవుతున్నాయనీ, అనారోగ్యానికి గురవుతామేమోనని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. వీరిది రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సైడ్కాల్వలు నిర్మించి ఆదుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

రోడ్లపైనే నీరు

సైడ్కాల్వలు లేకపోవడంతో రోడ్లపైనే నీరు నిలిచి ఉంటోంది. గ్రామమంతా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. కానీ కాలనీలో మాత్రం అరకొర వసతులతో ఉండ వలసి వస్తుందన్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసు కోవాలి.

- వెంకట్రావు, లింగంగుంట్ల దళిత కాలనీ వాసి.

అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి

లింగంగుంట్ల దళితకాలనీలో సైడ్ కాల్వలు లేవు. దాదాపు గ్రామంలో అన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ మెరుగ్గానే ఉంది. కాలనీలో మాత్రమే సక్రమంగా లేదు. మురికి నీరు పోవడానికి దారిలేక రోడ్లపైనే నిల్వ ఉండడంతో దోమల ఉధృతికి దారి తీస్తోంది దీనిద్వారా అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించాలి.

- దావీదు, దళితకాలనీ.

డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి

డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి సైడ్ కాల్వల నిర్మాణం చేపట్టాలి. మురికినీరు నిల్వ ఉండటం వల్ల కాలనీలో పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. దోమల ఉధృతి ఎక్కువగా ఉంది.

- కే. జాన్బాబు పెదకూరపాడు ఎమ్మార్పీఎస్ నాయకులు.

ప్రజా సమస్యలపై గళమెత్తిన టిడిపి కౌన్సిలర్లు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలోని మైలవరపు గుండయ్య మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో శనివారం కౌన్సిల్ సాధారణ సమావేశం ఉదయం 11గంటలకు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎజెండాలోని 23 అంశాలు చదివిన అనంతరం, ప్రజాసమస్యలపై టీడీపీ కౌన్సిలర్లు గంగా శ్రీనివాసరావు, జంగా సుజాత, బేరింగ్ మౌలాలి, పాములపాటి శివకుమారి మాట్లాడారు. ముందుగా 38వ వార్డు టీడీపీ కౌన్సిలర్ జంగా సుజాత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది కావస్తున్నా ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కనీసం డ్రైనేజీ పనులు కూడా జరగడంలేదని అన్నారు. దీనిపై మునిసిపల్ డిఈఈ. అబ్దుల్ రహీం మాట్లాడుతూ 6వ తేదిన టెండర్లు పిలిచి వెంటనే పనులు చేపడతామని తెలిపారు. దీనిపై కౌన్సిలర్ సుజాత మాట్లాడుతూ కనీసం డ్రైనేజీ పనులు కూడా సరిగ్గా జరగడం లేదని, ఏళ్ళ తరబడి ఈ సమస్య కొనసాగుతోందన్నారు. గత ఐదేళ్ళుగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కనీసం ఆ సమస్యనైనా పరిష్కరించాలని కోరారు. చైర్మన్ షేక్ రఫాని కలగజేసుకొని వెంటనే పనులు చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. 37వ వార్డు కౌన్సి లర్

సమావేశంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కౌన్సిలర్లు

పాములపాటి శివకుమార్ మాట్లాడుతూ తన వార్డు పరిధిలో చిలకలూరిపేటలో జరుగుతున్న అనధికార కట్టడాల గురించి ఆమె ప్రస్తావించారు. అధికారులు నోటీసులు ఇచ్చినా కట్టడాలు ఎందుకు ఆగడం లేదన్నారు..? అనధికార కట్టడాలకు సెట్ బ్యాక్స్ ఎందుకు లేవన్నారు.. తన వార్డులో డ్రైనేజీ సమస్య వల్ల 100 కుటుంబాలకు పైగా ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దష్టికి తీసుకొచ్చారు. గాంధీ పార్కు షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న ఆక్రమణల వల్ల

వైసీపీ కౌన్సిలర్లు సమావేశానికి గైర్హాజరు

సాదా సీదాగా ముగిసిన సమావేశం

షాపు రూములకి అద్దెలకు ఎవరూ రావడం లేదని అంటున్నారు. అక్కడ ఉన్న ఆక్రమణలు తొలగించ డానికి మీకున్న అభ్యంతరం ఏమిటి? వెంటనే ఆక్రమణకు తొలగించి షాపింగ్ కాంప్లెక్స్ రూములు అద్దెలకు ఇవ్వాలని, అద్దెలు చెల్లించని వారిని ఖాళీ చేయించి కొత్తవారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ త్వరలో బోర్డులు ఏ ర్పాటు చేస్తామని అనడంతో రెండు మూడు నెలలుగా ఇదే మాట చెబుతున్నారని ఆరోపించారు. అధికారులు కేవలం బోర్డులు పెట్టి చేతులు దులుపుకుందామంటే కుదరదని వివక్షత లేకుండా ఆక్రమణలన్నీ తొలగించాకే బోర్డులు పెట్టాలని తెలిపారు.

పురపాలక సంఘ పరిధిలోని ఎనిమిదో వార్డు టిడిపి కౌన్సిలర్ కొత్తకుమారి మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్లుగా కొన్ని అభివృద్ధి పనులు వార్డు పరిధిలో చేయాలని పలుమార్లు కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చినా గత పాలనలో చేయలేకపోయారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం జరిగిందన్నారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ అజెండాలోని అంశాలపై ఎవరూ అభ్యంతరం తెలపక పోవడంతో ఎజెండా ఆమోదిస్తున్నట్టు బెల్లుకొట్టి సమావేశం ముగిసిందని తెలియజేశారు. సమావేశానికి పలువురు వైసిపి కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నా రు....

మానసికోల్లాసానికి, శారీరక దారుఢ్యానికి క్రీడలు

రాష్ట్రస్థాయి మహిళా సాఫ్ట్బాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సెమీ ఫైనల్కు చేరుకున్న కృష్ణ, గుంటూరు, విజయనగరం, కడప జిల్లాల జట్లు

క్రీడల నుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే 'కన్నా'

తలపడుతున్న క్రీడాకారులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి ఉపయోగపడతాయని స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మండలంలోని దూళ్ళిపాళ్ల లయోలా ఇంజనీరింగ్ కళాశాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో రాష్ట్రస్థాయి మహిళా సాఫ్ట్బాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సభకు ఉమ్మడి గుంటూరు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కడో ప్రపంచంలో పుట్టిన సాఫ్ట్బాల్ మన దేశంలో విస్తరించి ప్రాధాన్యతను సంతరించుకోవడం అభినందించదగ్గ విషయమని అన్నారు. కార్యక్రమంలో సాఫ్ట్బాల్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ ఎం.వి.రమణ, నరసరావుపేట ఆక్స్ ఫర్డ్ స్కూల్ డైరెక్టర్ సిహెచ్ రాజారెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఈ వంశీకృష్ణారెడ్డి, సామంత్ రెడ్డి, ట్రెజరర్ జనార్ధన్ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరసింహారెడ్డి, లితం అడ్మిషన్ డైరెక్టర్ శ్రీనివాస్, సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ కె.శోభారాణి శ్రీనివాసరావు, ఎస్ సుధాకర్ యాదవ్ నెల్లూరు, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి కోటేశ్వరరావు, టిడిపి నాయకులు దరువూరి నాగేశ్వరరావు, ఆళ్ల అమరేశ్వర రావు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. పోటీలలో మొదటి రోజు జరిగిన లీగ్ మ్యాచ్ వివరాలు :

విజయనగరం జట్టు, ప్రకాశం జట్టుతో తలపడగా 10-0 పాయింట్ల తేడాతో విజయనగరం విజయం సాధించింది. శ్రీకాకుళం జట్టు ప్రకాశంతో తలపడగా10-0 పాయింట్లతో శ్రీకాకుళం, కర్నూలు జట్టు కృష్ణతో తలపడగా కృష్ణ జట్టు 1-2 పాయింట్ల తేడాతో విజయం సాధించాయి. గుంటూరు జట్టు, ఈస్ట్ గోదావరితో తలపడగా10-0 పాయింట్లతో గుంటూరు విజయం సాధించాయి. అనంత పురం, కడప జట్టుతో తలపడగా 3-4 తేడాతో కడప, విజయనగరం జట్టు శ్రీకాకుళంతో తలపడగా 9-3 పాయింట్లతో విజయనగరం విజయం సాధించింది. కర్నూలు జట్టు చిత్తూరుతో తలపడగా 9-8 పాయింట్లతో కర్నూలు, గుం టూరు జట్టు విశాఖపట్నంతో తలపడగా 10-0 తేడా తో గుంటూరు విజయం సాధించాయి. అనంతపురం జట్టు నెల్లూరు తో తలపడగా 11-1 పాయింట్లతో అనంతపురం, కృష్ణ జట్టు చిత్తూరుతో తలపడగా 8-1 పాయింట్లో తేడాతో కృష్ణ విజయం సాధించాయి. ఈస్ట్గోదావరి జట్టు విశాఖ పట్నంతో తలపడగా 3-2 పాయింట్లతో ఈస్ట్ గోదావరి, కడపజట్టు నెల్లూరుతో తలపడగా 5-2 పాయింట్లతో కడప విజయం సాధించాయి. క్వార్టర్స్లోని కడప జట్టు కర్నూలు తో తలపడగా 11-0 పాయింట్లో తేడాతో కడప విజయం సాధించింది. కృష్ణ జట్టు అనంతపురంతో తలపడగా 3-2 పాయింట్లతో కృష్ణ విజయం సాధించాయి. గుంటూరు జట్టు శ్రీకాకుళంతో తలపడగా 6-2 పాయింట్లతో గుంటూరు విజయం సాధించింది. విజయనగరం జట్టు ఈస్ట్ గోదావరి తో తలపడగా 10-0 పాయింట్లు తేడాతో విజయనగరం జట్టు విజయం సాధించింది. కడప, కృష్ణ, గుంటూరు, విజయనగరం సెమీ ఫైనల్కు చేరుకున్నాయి. ఆదివారం జరగనున్న సెమీఫైనల్ లో కడప జట్టు గుంటూరుతో, కృష్ణ జట్టు విజయనగరంతో తెలపడనున్నాయి.

రసాభాసగా తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

పెండింగ్ పనులపై అధికారులను నిలదీసిన కౌన్సిలర్లు

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం రసాభాసగా ముగిసింది. అసంపూర్తిగా నిలిచిపోయిన అభివృద్ధి పనులపై కౌన్సిలర్లు ముక్తకంఠంతో అధికారులను నిలదీశారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం కౌన్సిల్ హాలులో చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన నిర్వహించారు. సమావేశం ప్రారంభంలో గంగానమ్మ గుడి వద్ద మంజూరైన రోడ్డు ఎందుకు నిర్మించటం లేదని టిడిపి కౌన్సిలర్ బ్రహ్మేశ్వరరావు ప్రశ్నించారు. రోడ్డు పల్లంగా ఉందని వర్షాలకు నీరు నిలచిపోతుందని, వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారని కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీకాంత్ బదులిస్తూ సైడ్ డ్రెయిన్‌లో వ్యర్థాలు పేరుకుపోయి వర్షపు నీరు రోడ్డుపై చేరుతుందని చెప్పారు. మంజూరైన రోడ్డును నిర్మించకపోవడంతోనే సమస్య ఎదురవుతుందని బ్రహ్మేశ్వరరావు చెప్పడంతో ఎంఈ జోక్యం చేసుకొని రోడ్డుపై రోడ్డు వేయటం సాధ్యం కాదని సమాధానం ఇచ్చారు. ఎంఇ సమాధానంతో ఆగ్రహించిన టీడీపీ కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తి కౌన్సిలర్లకు కనీస గౌరవం గౌరవం ఇవ్వని ఎంఈని వెంటనే డీఎంఈకి సరెండర్ చేయాలన్నారు. అదే సమయంలో చైర్‌పర్సన్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంజూరైన పనులను అధికారులు నిలువరించడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు, అధ్యక్ష స్థానంలో చైర్పర్సన్ రాధిక

అక్రమ నిర్మాణాలు అధికారులకు పట్టవా?

పట్టణంలో అక్రమ నిర్మాణాలపై వైసీపీ కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. మట్లపూడి సంధ్యారాణి మాట్లాడుతూ అక్రమ భవన నిర్మాణాలు జరుగుతున్నాయని, వాటిని టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు అడ్డుకోవటం లేదని ప్రశ్నించారు. మరో కౌన్సిలర్ మగల్ రహమత్ బేగ్, ఆవుల కోటయ్య, షేక్ దుబాయ్ బాబు మాట్లాడుతూ నాలుగైదు అంతస్తులు అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని వాటిని అడ్డుకోకుండా, అధికారులకు ఇష్టమైనవారికి అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. కౌన్సిలర్ల ప్రశ్నకు అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీమన్నారాయణ బదులిస్తూ అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి నోటీసులు ఇస్తున్నట్లు చెప్పారు. అదే సమయంలో టీడీపీ కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తి లేచి గత ప్రభుత్వంలో అక్రమ నిర్మాణాలు అనేకం ఉన్నాయని అనడంతో చైర్‌పర్సన్ రాధిక బదులిస్తూ తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని వార్డులను సమంగా అభివృద్ధి చేశామన్నారు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం జరగటంతో చైర్‌పర్సన్‌కు మద్దత్తుగా వైసిపి కౌన్సిలర్‌లు నిలచి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. సమావేశం ఒకసారి గందర గోళంగా మారడంతో చైర్‌పర్సన్ సమావేశాన్ని కొద్దిసేపు వాయిదా వేశారు. అనంతరం సమావేశం ప్రారంభం కాగానే టిడిపి కౌన్సిలర్ దేసు యుగంధర్ మాట్లాడుతూ రణరంగ చౌక్‌లో జరిగిన అమరవీరుల సంస్మరణ సభకు రూ.4లక్షలు దేనికి ఖర్చు చేశారో చెప్పాలని కోరారు. ఇదే అంశాన్ని బలపరుస్తూ కౌన్సిలర్లు గోగిరెడ్డి మానసారెడ్డి, బ్రహ్మేశ్వర రావులు ఖర్చు చేసింది గోరంత, లక్షల్లో బిల్లులు పెడుతున్నారని ఆరోపించారు. దీనిపై విచారణ జరుపుతామని చైర్‌పర్సన్ హామీ ఇవ్వటంతో శాంతించారు. వార్డులో గుంతలు పూడ్చడం లేదని, అభివృద్ధి పనులు చేయించాలని, కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు కె జయపాల్, షేక్ ఇస్మాయిల్, అడుసుమల్లి వెంకటేశ్వర రావు, దాసరి వసంతరావులు కోరారు. అనంతరం అజెండాలని అంశాలు ఆమోది స్తున్నట్లు చైర్‌పర్సన్ ప్రకటించటంతో సమా వేశం ముగిసింది. సమావేశంలో ఇన్‌చార్జి కమిషనర్ వీఎం లక్ష్మీపతిరావు, పలువురు కౌన్సిలర్‌లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కార్మికులు

ప్రభుత్వం హామీలు అమలు చేయాలని ఆటో కార్మికుల నిరసన

ప్రజాశక్తి - మంగళగిరి

ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ప్రత్యామ్నాయం ఉపాధి కల్పించాలి ఆలిండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో శనివారం నిరసన వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా నాయకులు తన్నీరు శ్రీరాములు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో ఆలిండియా రోడ్డు ట్రాన్స్ పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిన ఈ నేపద్యంలో ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని వాహన మిత్ర 25000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు పది లక్షల మంది ఆటో డ్రైవర్లు స్వయం ఉపాధి పొందుతున్నారు. ఈనెల 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల ఆటో కార్మికులకు బాడుగలు తగ్గుతాయని, ప్రభుత్వం ఎన్నికల ముందు ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర పథకం కింద 25000 ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణ, మండల కేంద్రాలలో ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, ఓలా, ఉబర్, రాపిడ్ కంపెనీలు నడుపుతున్న యాప్ రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే యాప్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. వాహన ఫిట్నెస్ ఏ టి ఎస్ ఆటోమేటిక్ ట్రాకులు ప్రైవేటు వారికి ఇవ్వడం రద్దు చేయాలని వాహన ఫిట్‌నెస్ ప్రభుత్వమే నిర్వహించాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జీవో నెంబర్ 21 రద్దు చేయాలని అన్ని రకాల ఫీజులు పెనాల్టీలు తగ్గించాలని లేనిపక్షంలో సెప్టెంబర్ 19వ తేదీన రవాణా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చలో విజయవాడ నిర్వహిస్తామని అన్నారు. మంగళగిరి పట్టణ సిఐటియు కార్యదర్శి ఎం.బాలాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన న్యాయ సంహిత డ్రైవర్లకు భారీ పెనాల్టీలు జైలు శిక్షలు బి.ఎన్.ఎస్106(1)&2 సెక్షన్లు రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పానకాల శ్రీ లక్ష్మి నరసింహ టాటా మ్యాజిక్ యూనియన్ నాయకులు ఘట్టం నవీన్, వై.ఏడుకొండలు, ఆర్.హనుమంతరావు, వి.విజయ్ కుమార్, బి.వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిని పరిశీలిస్తున్న అడిషనల్ ఎస్పీ రమణమూర్తి

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

అడిషనల్ ఎస్పీ జి.వి.రమణమూర్తి

ప్రజాశక్తి - పెదకాకాని

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నామని అడిషనల్ ఎస్‌పి రమణమూర్తి చెప్పారు. ఇటీవల కాలంలో పెదకాకాని పరిధిలోని జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల విశ్లేషణకు శనివారం అడిషనల్ ఎస్‌పి జి.వి. రమణమూర్తి, పలు శాఖల అధికారులు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించారు. ఆయా ప్రదేశాలలో వాహన ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు సూచించారు. గుంటూరు నుండి విజయవాడకు వెళ్లే, విజయవాడ నుండి గుంటూరు వచ్చే జాతీయ రహదారిపై ఉన్న డైవర్షన్లు మార్చాలని వీటివలన అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పెదకాకాని మండలంలో అధిక భాగం జాతీయ రహదారి కలిగి ఉంది అని అందుకే ఇక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని జాతీయ రహదారిపై బంప్ ఉండడం గుర్తించి మరమ్మతులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని సీ.ఐ టి.పినారాయణస్వామి, డిసిఆర్బి సిఐ బిలాలుద్దీన్, మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వి.విజయ సారథి, ఎస్ఐ డి.రామకృష్ణ, ఆర్ అండ్ బి ఏ.ఈ వి.సాయికృష్ణ, ఎన్‌హెచ్ఐ ఇంజనీర్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గండిని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు, వినతి పత్రం ఇస్తున్న నాయకులు

గండి కొట్టారు.. పూడ్చడం మరిచారు..

- వరదనీరు వెళ్లేందుకు తీసిన గండిని పూడ్చాలని సిపిఎం డిమాండ్
- ప్రమాదాలకు నిలయంగా సత్రం రోడ్డు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

చిన కాకాని గ్రామంలో సత్రం రోడ్లు లో పడిన గండిని కొట్టారు.. పూడ్చడం మర్చిపోయారని సిపిఎం నాయకులు ఎద్దేవా చేశారు. గండిని పూడ్చి వెంటనే కల్వర్టు కట్టి సిసి రోడ్ వేయాలని అలాగే గుంటూరు ఛానల్‌కు చినకాకాని వద్ద పడిన గండిని పూడ్చి పటిష్టవంతంగా మరమత్తు చేయాలని సిపిఎం పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ మంగళగిరి రూరల్ కమిటీ ఆధ్వర్యంలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈమని అప్పారావు మాట్లాడుతూ చినకాకాని లోని సత్రం రోడ్డులో గతంలో వర్షాలకు గండి పడిందని దీన్ని తాత్కాలికంగా పూడ్చారని ఇటీవల కురిసిన వర్షాలకు దీన్ దయాల్ నగర్ ఇళ్లల్లోకి వర్షపు నీరు రావడంతో వాటిని పంపించడం కోసం సత్రం రోడ్డులోని సబ్ స్టేషన్ వద్ద గతంలో పుడ్చిన గండినే మరలా పెద్దగా గండిని చేసి నీటిని బయటకు పంపించారు. దీనితో ఆ రోడ్డులో వెళ్లే వాహనదారులకు ప్రమాదాలు గురై గండిలో పడిపోతున్నారని, ఇటీవల ఆటో, మరోసారి బుల్లెట్ పై వెళుతున్న వాహనదారులు, రెండు వాహనాలు కూడా ఆ గండిలో పడిపోయినాయన్నారు. శాశ్వత ప్రాతిపదికన వెంటనే కల్వర్టు కట్టి సిసి రోడ్లు వేయాలని అలాగే దీన్ దయాల్ నగర్‌కు వస్తున్న ముంపును వెంటనే పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం రాష్ట్ర ప్రభుత్వాన్ని, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను డిమాండ్ చేశారు. గుంటూరు ఛానల్లో గతంలో కూడా గండ్లు పడ్డాయని వీటికి మరమ్మత్తులను తూతూ మంత్రంగా చేశారని, ప్రభుత్వం స్పందించి ఛానల్‌కు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం బృందం సచివాలయం అధికారులను కలిసి సమస్యలపై వినతి పత్రం సమర్పించి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మంగళగిరి రూరల్ మండల కార్యదర్శి వుద్దంటి దుర్గారావు మండల నాయకులు జి.బాబు వరప్రసాద్ నాయకులు గాదె మాధవరెడ్డి, బి.సత్యమారెడ్డి, బి.పేరెడ్డి, గాదె గోపాల్ రెడ్డి, రామిరెడ్డి, దోసపాటి నరసింహారావు, పాలేటి అప్పారావు, కటారి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

న్యాయమూర్తి పవన్ కుమార్

మాతృ భాషా దినోత్సవం సందర్భంగా తెలుగులో తీర్పు

ప్రజాశక్తి - తెనాలి

మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం తెనాలి కోర్టులో ఐదు కేసులలో న్యాయమూర్తి పవన్ కుమార్ తెలుగులో తీర్పు వెలువ రించారు. వీటిలో నాలుగు పౌర దావాలు, వాగ్దాన పత్రాల మీద దాఖలు చేసినవి కాగా, మరో కేసు మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి పై భారతీయ శిక్షా స్మృతి క్రింద నమోదు చేయబడిన వ్యాజ్యమని న్యాయస్థాన సిబ్బంది తెలిపారు. ఈయన గతంలో కూడా పలు విభిన్న అంశాల్లో తెలుగులో తీర్పు చెప్పారు. మాతృభాషా దినోత్సవం రోజున తెలుగులో తీర్పునిచ్చిన న్యాయమూర్తిని పలువురు అభినందించారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి వై.నేతాజీ

గృహ నిర్మాణ పథకం లబ్ధిదారులకు నిధులు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

గృహ నిర్మాణ పథకం ద్వారా ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు హౌసింగ్ కార్పొరేషన్ నుండి పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే మంజూరు చేయాలని, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి కుంచనపల్లిలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి సిపిఎం నాయకురాలు కొండపల్లి యశోధ అధ్యక్షత వహించారు. నేతాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం దాటుతున్న గీహ నిర్మాణ పథకం ద్వారా ఇల్లు నిర్మించుకుని లబ్ధిదారులకు పెండింగ్‌లో ఉన్న నిధులు మంజూరు చేయలేదని అన్నారు. ఒకవైపు ఇల్లు నిర్మాణం కాక, అద్దెలు చెల్లించుకోలేక లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడుతు న్నారని ఆయన అన్నారు. కొత్తగా హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా పథకం లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకునేందుకు ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం ఇప్పటివరకు గఅహ నిర్మాణ పథకం క్రింద నిధులు కానీ, గృహాలు కానీ మంజూరు చేయలేదని ఆయన విమర్శించారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు ప్రజలపై భారాల పడుతున్న, ఇంటి అద్దెలు చెల్లించుకోలేక ప్రజల అవస్థలు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం గఅహ నిర్మాణ పథకాన్ని అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు. వెంటనే గృహ నిర్మాణ పథకం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగ వెంకటేశ్వర్లు, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, మండల నాయకులు కాజా వెంకటేశ్వరరావు, నాగ పోగు విజయ రాజు, కంచర్ల సాంబశివరావు, నల్లపు కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యాగంటి మల్లికార్జున రావు

రైతు బాంధవుడు చంద్రబాబు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

సాగు, తాగునీటికి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టులకు లిఫ్ట్ ఇరిగేషన్లు నిర్మించి ఆంధ్ర రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుదని టిడిపి సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు అన్నారు. శనివారం విలేకరులతో యాగంటి మాట్లాడుతూ తెలుగు గంగ ప్రాజెక్టును నిర్మించి రాయలసీమ, తమిళనాడుకు సాగు, తాగునీటిని రామారావు అందించారనీ, ఆయన స్ఫూర్తితో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను కృష్ణా ఆయకట్టుకు, శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలు చిత్తూరు జిల్లాకు సాగు, తాగునీరు అందించిన ఘనత చంద్రబాబుది అని యాగంటి కొనియాడారు. 2024లో కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక ఈ 15నెలల కాలంలో జిల్లాకు రూ. 3,890 కోట్లు కేటాయించి హంద్రీనీవా - ప్రాజెక్టు పనులు పూర్తిచేసి ఆంధ్ర రాష్ట్రానికి చివర నియోజకవర్గమైన కుప్పంకు కృష్ణా జలాలని అందిస్తున్నారన్నారు. సమావేశంలో తిక్కా కొండలు, శ్యామరాజుపురం సర్పంచ్ రామారావు, డాన్ శీను, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిన్నంశెట్టి కృష్ణ, దుర్బాకుల ప్రసాద్, మస్తాన్‌వలి, రఫీ పాల్గొన్నారు.

పంట నమోదును డిఏఓ పరిశీలన

ప్రజాశక్తి - పెదకూరపాడు

పంటలు నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు పరిశీలించారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో ప్రత్తి పంట ఈ క్రాప్‌ను నమోదు విధానాన్ని తనిఖీ చేసి స్వయంగా ఈ క్రాప్ చేశారు. ఈ క్రాపు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి డి.కృష్ణయ్య వ్యవసాయ సిబ్బంది అనూష, విదుష, హనుమాన్ నాయక్ పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్‌పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ గిరిధర్

ఫ్లోరోసిస్ నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి - అమరావతి

మండలం ధరణికోట -2లోని అత్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్యమందిరంలో జాతీయ ఫ్లోరిసిస్ నియంత్రణ, నివారణా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గుంటూరు జిల్లా ఫ్లోరోసిస్ నియంత్రణ అధికారి డాక్టర్ గిరిధర్ హాజరై ఫ్లోరోసిస్ నియంత్రణ, నివారణ గురించి ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఫ్లోరోసిస్ వ్యాప్తి, నివారణ గురించి తెలియజేసారు. బోర్‌వెల్ తాగు నీరు, పొగాకు సంబంధింత వస్తువులు, పానీపూరి, కుర్‌కురే వంటి వాటిని తిన్నపుడు అందులో కలిపే బ్లాక్‌సాల్ట్, బ్లాక్‌టీ మితిమీరి ఉపయోగిస్తే వ్యాధి సంక్రమిస్తుందని తెలిపారు. సంబంధిత పాఠశాలలో చదువుతున్న 3, 4, 5 వ తరగతి పిల్లలందరికి వైద్య పరీక్షలు నిర్వహిం చారు. తాగునీరు, కాల్షియం, విటమిన్ సి, ఇ అధికంగా పోషకాలున్న కూరలు, పండ్లు తీసుకోవాలన్నారు. సిహెచ్ఓ, పుష్పలత, అనుమా, కె వెంకటరావమ్మ, ఆశాకార్యకర్త కోటేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.పద్మావతి పాల్గొన్నారు.

నిరుపయోగంగా చెత్త సంపద కేంద్రాలు

ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు ... రూ. లక్షల నిధులు వృథా

కొండ్రముట్లలో రోడ్డు పక్కనే పడేసిన చెత్త

వినియోగంలో లేని చెత్త సంపద కేంద్రం

ప్రజాశక్తి-ఈపూరు

స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్రా లక్ష్యాలకు తూట్లు పొడుస్తూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామాల ముఖద్వారాలు చెత్త నిల్వలతో దర్శనమిస్తున్నాయి. మండలంలోని కొండ్రముట్ల గ్రామంలో చెత్త సంపద కేంద్రాలకు చేరాల్సిన చెత్తను రోడ్డు పక్కనే పడేస్తున్నారు. చెత్త నుండి ఎరువును తయారు చేసి సంపద సృష్టించాలని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. పారిశుద్ధ్య కార్మికులు గ్రామంలో తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి చెత్త సంపద కేంద్రాలకు తరలించాల్సి ఉండగా, అందుకు భిన్నంగా ఇళ్ల నుండి చెత్తను సేకరిస్తున్నారు. మండలంలోని ఈపూరు, కొచ్చర్ల, ముప్పాళ్ళ, అగ్నిగుండాల, ఊడిజర్ల, బొగ్గరం ఇవి కాక మిగిలిన గ్రామపంచాయతీలలో ఇదే తంతు నడుస్తోంది. అయితే సేకరించిన చెత్తను రోడ్డు పక్కనే పడేయడంతో ప్రజలు దుర్వాసనకు ఇబ్బందిపడుతున్నారు. చెత్తకు నిప్పు పెట్టడంతో దాని నుండి వెలువడే దట్టమైన పొగతో వినుకొండ-కారంపూడి ప్రధాన రహదారిపై తిరిగే వాహనదారులకు ఎదురొచ్చే వాహనాలు కనపడక ఎప్పుడు ఏ ప్రమాదం జరిగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రం ఈపూరు చెత్త సంపద కేంద్రంలో ఈపూరు, బొల్లాపల్లి మండలాలలోని అన్ని గ్రామ పంచాయతీల క్లాప్ మిత్రలకు వర్మీ కంపోస్టు, తడి, పొడి చెత్త నుండి ఎరువు తయారు చేయడంపై శిక్షణ ఇచ్చారు. అప్పటి పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఈపూరులోని చెత్త సంపద కేంద్రాన్ని సందర్శించి క్లాప్ మిత్రలకు ఎరువు తయారు చేయడం ద్వారా పొందే ఆర్థిక ప్రయోజనాలను వివరించారు. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన చెత్త సంపద కేంద్రాలు అసాంఘిక కార్యక్రమాలకు, మందుబాబులకు ఆవాసంగా మారి మద్యం సీసాలతో దర్శనమిస్తున్నాయి. అధికారుల పర్య వేక్షణ లేకపోవడంతో సిబ్బంది సేకరించిన చెత్తను రోడ్ల పక్కన పడేయడం, కాల్చేయడంతో ఇబ్బందులు తలెత్తు తున్నాయి.

ఈవోపీఆర్డీ-ఎన్ వెంకట శివరామకృష్ణను వివరణ కోరగా రోడ్డు పక్కన చెత్తను వేయకుండా చర్యలు చేపడతామని, చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తెస్తామని చెప్పారు.

నెహ్రూనగర్‌లో అభివృద్ధికి నిధులెందుకు కేటాయించరు?

కొన్ని వార్డుల్లోనే అభివృద్ధి.. నిలదీసిన కౌన్సిలర్ అరుణకుమారి

కోర్టు కేసులు వాదించేందుకు న్యాయవాది మారెడ్డి శ్రీనివాసరెడ్డికి ఆమోదం

సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ అరుణకుమారి

ప్రజాశక్తి - మాచర్ల

కొన్ని వార్డుల్లోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ నెహ్రూనగర్ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారంటూ 1వ వార్డు కౌన్సిలర్ గట్ల అరుణకుమారి అధికారులను నిలదీశారు. శనివారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ అధ్యక్షతన పురపాలక సంఘ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అజెండాలోని 14 అంశాలను చర్చించి, అన్ని అంశాలను ఆమోదించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గట్ల అరుణ కుమారి మాట్లాడుతూ పట్టణంలోని 31వార్డులలో అభివృద్ధి పనుల నిమిత్తం రూ.4కోట్లు మంజురయ్యాయని, కానీ 1 నుండి 4 వార్డులలో అభివృద్ధి పనులకు నిధులు ఎందుకు మంజూరు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస సమాచారం ఇవ్వకుండా తన వార్డులో నూతన మోటర్‌ను బిగించారని, తమకు ప్రాధాన్యత ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 29వ వార్డు కౌన్సిలర్ షేక్ సుభాని మాట్లాడుతూ జులైలో రూ.5లక్షల వ్యయంతో 1వ వార్డులో నీటి మోటార్ బిగించారని, తిరిగి అదే మోటార్‌కు రూ.1.21లక్షల మరమ్మత్తులు నిమిత్తం ఐదవ అంశం కింద ఎందుకు చేర్చారని ప్రశ్నించారు. పట్టణంలో రోడ్లు వేయలేని ప్రాంతాల్లో నూతన రోడ్ల నిర్మాణం కొరకు నిధులు ఎలా కేటాయిస్తారని అధికారులను నిలదీశారు. మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్ మాట్లాడుతూ వైస్‌చైర్మన్‌తో పాటు ఐదుగురు కౌన్సిలర్లతో కమిటీని ఏర్పాటు చేసి, జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, వారు సూచనల మేరకే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయటం జరుగు తుందని తెలిపారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ కాలపరి మితి ముగిసినందున మాచర్ల పురపాలక సంఘానికి న్యాయ సలహాలు, కోర్టు కేసులను వాదించేందుకు మూడేళ్లపాటు పురపాలక సంఘం తరుపున పని చేసేందుకు న్యాయవాది మారెడ్డి శ్రీనివాసరెడ్డిని నియమించేందుకు కౌన్సిలర్ సుభాని ప్రతిపాదించగా సభ్యులు ఆమోదం తెలిపారు. సమావేశంలో కమిషనర్ డి.వేణుబాబు, పలుశాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

యధాతథంగా ఎన్టీఆర్ భరోసా

ప్రజాశక్తి- రెంటచింతల

మండలంలో దివ్యాంగులందరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు యధాతథంగా అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. 40శాతం కంటే తక్కువ వైకల్యం ఉన్నవారికి పింఛను నిలుపుదల చేస్తూ ఇచ్చిన నోటీసులను అధికారులు ఉపసంహరించుకున్నారు.

40 టన్నుల యూరియా సరఫరా

ప్రజాశక్తి- రెంటచింతల

మండలంలోని తుమ్మరకోట, గోలి గ్రామాలకు శనివారం 40 టన్నుల యూరియా సర ఫరా చేసినట్లు వ్యవసాయాధికారి కట్టా లక్ష్మారెడ్డి తెలిపారు. అన్నదాతలు ఆధార్‌కార్డు లేదా పాసు బుక్ తోరైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి యూరియా తీసుకోవాలని ఆయన కోరారు.

వైభవంగా గణేష్ విగ్రహ నిమజ్జనం

ప్రజాశక్తి - విపి సౌత్

మాచర్ల మండలం బెల్లంకొండవారి పాలెం గ్రామంలో వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది.ముందుగా వినాయక విగ్రహం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయకుడి విగ్రహాన్ని గ్రామ పుర వీధుల్లో ఊరేగింపు జరిపారు. మహిళలు,యువకులు నత్యాలు చేస్తూ గణేష్ ఊరేగింపు లో సందడి చేశారు.గణేష్ విగ్రహాన్ని కృష్ణాజలాశయం లో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో చిరుమామిల్ల మల్లయ్య, హనుమంతరావు, చిరుమామిల్ల సుబ్బయ్య,కొల్లూరి వెంకట్రామయ్య,దూళిపాళ్ల



వెంకటేశ్వర్లు, తంగేళ్ల శ్రీను,జయరామయ్య,బి.సైదారావు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వినాయక చవితిని పురస్కరించుకుని సత్తెనపల్లి పట్టణం మండలంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శనివారం సందర్శించారు. గణనాథునికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్తెనపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వై రామస్వామి, మస్తాన్వలి పాల్గొన్నారు.

రాయితీలు అందజేస్తున్న మేనేజర్ నరేంద్ర కుమార్

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి సంగం డైరీ కట్టుబడి ఉందనీ, పశు పోషకులను, పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు సంగం అనేక రాయితీలు కల్పిస్తుందని నరసరావుపేట పాలశీతలీకరణ మేనేజర్ కె.నరేష్‌బాబు అన్నారు. రొంపిచర్ల మండలం అన్నవరం గ్రామంలో శనివారం 48 మంది పాల ఉత్పత్తిదారులకు డైరీ, గ్రామ పాలసేకరణ సెంటర్ మిగులు నిధుల నుండి రూ 2.90 లక్షలను బోనస్ పంపిణీ చేశారు. మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది డైరీ మిగులు నిధులలో 75 శాతం పైగా ఉత్పత్తిదారులకు సంక్షేమ పథకాల రూపంలో అందజేస్తు న్నామన్నారు. ఉత్పత్తిదారుల కుటుంబ సభ్యులకు డివిసి హాస్పిటల్‌లో 50శాతం రాయితీపై వైద్య సౌకర్యం, పాల ఉత్పత్తిదారునికి, పశువులకు సైతం అతి తక్కువ ప్రీమియంతో బీమా వర్తింప చేస్తున్నామన్నారు. నలుగురు పాలఉత్పత్తిదారులు గ్రూపుగా ఏర్పడితే రూ 3.20 లక్షలు సున్నావడ్డీపై అందిస్తామన్నారు. తగ్గిపోతున్న పశు సంపదను, పాల ఉత్పత్తిని పెంచేందుకు మేలు జాతి పశువుల సంఖ్య పెంచడంలో భాగంగా 99శాతం పడ్డ దూడలు పుట్టే కృత్రిమ గర్భాధారణ ఇంజక్షన్లను 80శాతం రాయితీపై పంపిణీ చేస్తున్నామన్నారు. అధిక మొత్తంలో పాలు ఉత్పత్తి చేసిన కె.వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాసరావు, జి.నాగేశ్వరరావుకు నగదుతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కృష్ణారెడ్డి, సెంటర్ నిర్వాహకులు పచ్చవ రామారావు పాలఉత్పత్తి దారులు పాల్గొన్నారు.

అమరావతిని జిల్లా కేంద్రం చేయండి

ప్రజాశక్తి - అమరావతి

అమరావతిని జిల్లాగా ప్రకటించి జిల్లా కేంద్రంగా చేయాలని అమరావతి పెన్షనర్స్ అసోసియేషన్ వారు తీర్మానం చేశారు. శనివారం అమరావతి యోగాశ్రమంలోని పెన్షనర్స్ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహిం చారు. సభకు సంఘ అధ్యక్షులు నడకుదురు నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. సంఘ గౌరవ అధ్యక్షులు వై. సుబ్బా రావు మాట్లాడుతు కొత్తజిల్లాకు కావలిసినంత ప్రభుత్వ భూమి, భవనాలు అందుబాటులో ఉన్నాయనీ, అయిదు నియోజకవర్గాలకు సెంటర్‌గా ఉంటుందని అన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి పి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పెన్షనర్స్ కు రావలిసిన డిఆర్‌లు మంజూరు చేయాలనీ, పిఆర్‌సి కమిటీ నియమించి ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. తొలుత ఇటీవల మరణించిన ఎన్ఆర్ఐ డాక్టర్ పొదిలి సుధాకర్, పెన్షనర్స్‌కు సంతాపం తెలిపారు. సంఘ మాజీ అధ్యక్షులు, ట్రెజరర్ నంబూరు వెంకటేశ్వర్లు, పి. సూర్యనారాయణ, యన్. వెంకటపతి, కె. హనుమంతరావు, వి. రాయప్ప భాస్కరరెడ్డి, బి.శివరామయ్య అమీర్‌ఖాదర్, మస్తాన్ రావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐసిటిసి కౌన్సిలర్ రఫీ

హెచ్ఐవి ఎయిడ్స్ నివారణపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - తెనాలి

చేయూత వెల్ఫేర్ హెచ్ఐవి ఎంపవర్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక ఐతానగర్ సెయింట్ పీటర్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో హెచ్ఐవి ఎయిడ్స్ నివారణపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మార్గదర్శకాల మేరకు నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిథిగా తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఐ.సి.టి.సి కౌన్సిలర్ రఫీ పాల్గొని మాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాధి సోకడానికి గల కారణాలు, సోకే విధానం, దానిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధి సోకినవారు పాటించాల్సిన నియమాలను వివరించారు. వ్యాధి సోకిన వారికి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఏ ఆర్ టి సెంటర్ ద్వారా ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఎపిశాక్స్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1097. ఈ కార్యక్రమంలో చేయూత వెల్ఫేర్ హెచ్ .ఐ.వి ఎంపవర్మెంట్ సొసైటీ ప్రోగ్రాం మేనేజర్ రామకృష్ణ, ఫిరోజ్ అవుట్ రీచ్ వర్కర్స్ రామలక్ష్మి, ఎస్తేరు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగరాజకుమార్‌ను సన్మానిస్తున్న గుమస్తా సంఘం ప్రతినిధులు

నాగరాజుకుమార్‌కు సన్మానం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి కోర్టులో పనిచేసే పదవి విరమణ పొందిన డి.వి.ఆర్. నాగరాజకుమార్‌ను శనివారం మంగళగిరి న్యాయవాదుల గుమస్తాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సంఘం అధ్యక్షులు యు.ధర్మారెడ్డి, కార్యదర్శి కె.ముత్తయ్య, ఉపాధ్యక్షులు వి.పిచ్చియ్య, సహాయ కార్యదర్శి ఎ.శ్రీనివాసరావు, ట్రెజరర్ డి.చిరంజీవి, ఎ.వి.రమణ పాల్గొన్నారు.

ఆమ్ ఆద్మీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా రాచపూడి నియామకం

ప్రజాశక్తి - తాడికొండ

తాడికొండ నియోజకవర్గ ఆమ్ ఆద్మీ పార్టీ కోఆర్డినేటరగా రాచపూడి వెంకట సరసింహరావు నియామకం. ఆమ్ ఆద్మీ పార్టీ స్టేట్ కన్వీనర్ శీరా రమేష్ తనను నమ్మి బాధ్యతను అప్పగించినందుకు పార్టీకి కృతజ్ఞతతో ఎల్లవేళలా సేవలందిస్తానని వెంకట నరసింహారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి గ్రామంలో బూత్ స్థాయి నుంచి సభ్యులను ఏర్పాటు చేసుకోవడం ద్వారా మండల స్థాయిలో కమిటీ నిర్మించుకొని పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేసి, లంచగొండి తనానికి వ్యతిరేకంగా పోరాడతనని అన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి అండగా నిలిచి,పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు దఅష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా పోరాడతానని ఆయన తెలిపారు.

నేటి నుంచి ఉచిత యోగ శిక్షణ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీ లక్ష్మీ నారాయణస్వామి వారి దేవస్థానం ఆవరణలో శ్రీ రాధాకఅష్ణ యోగ సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 31 వ తేదీన ఉచిత యోగ శిక్షణ శిబిరం ప్రారంభమవుతుందని యోగ సేవా కేంద్రం వ్యవస్థాపకులు, ప్రధాన యోగాచార్యులు పడమట రాధాకఅష్ణ యోగి గురూజీ శని వారం తెలిపారు. మూడు వారాలు పాటు జరిగే యోగ శిక్షణ శిబిరంలో యోగాసనములు, ప్రాణాయామం, ధ్యానంలలో శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గురూజీ విజ్ఞప్తి చేశారు.

ఎరువుల కొరత నివారించాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - పెదనందిపాడు

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటశివరావు

పెదనందిపాడు, కాకుమాను మండలాలలో ఎరువుల కొరత నివారించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు డిమాండ్ చేశారు. శనివారం పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో శివరావు మాట్లాడుతూ మార్కెట్లో యూరియా, డిఏపీ కొరత తీవ్రంగా ఉందని, ఎరువులు లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాకుమాను మండలంలో అత్యధికంగా వరి సాగు చేశారు. వరికి ప్రస్తుతం ఎరువులు వేయాల్సిన పరిస్థితి ఉంది. ప్రైవేటు వ్యక్తులు యూరియా బ్లాక్ లో 400 రూపాయలకు అమ్ముతున్నారని తెలిపారు. సొసైటీలలో, రైతు సేవా కేంద్రాలలో ఎరువులు అందుబా టులో ఉండటం లేదు. పెదనందిపాడు మండలంలో పత్తి పంట అధికంగా సాగు చేశారు. ఈ పంటకు 40 రోజులు అనంతరం ఎరువులు అందించాలి. ఈ పరిస్థితుల్లో ఎరువుల కొరత తీవ్రంగా ఉండడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. అధికారుల వెంటనే చొరవ తీసుకొని ఎరువుల కొరత నివారించాలని, బ్లాక్ మార్కెట్ ఆపాలని, సొసైటీలలో, రైతు సేవా కేంద్రాలలో తగినన్ని ఎరువులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పొగాకు కొనుగోలు వేగవంతం చేయాలని, రైతుల వద్ద ఉన్న మొత్తం పొగాకు కొనాలని కోరారు. ఇప్పటివరకు కొన్న పొగాకుకు ఒక్క రూపాయి కూడా రైతులకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సాగు మొదలై, పెట్టుబడులు పెట్టవలసిన నేపథ్యంలో రైతుల వద్ద డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, ముద్దన వెంకటేశ్వర్లు, జంపని రామారావు, కాపు వెంకట సుబ్బారావు, పసుపులేటి శేషగిరిరావు పాల్గొన్నారు.

వీటిజేయంలో ఘనంగా ఫౌండర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి - మంగళగిరి

వీటిజేయం & ఐవీటీఆర్ డిగ్రీ కళాశాలలో ఫౌండర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గొడవర్తి నాగేశ్వరరావు వ్యవహరించారు. తొలుత కళాశాల ఫౌండర్స్ అయినా వెనిగళ్ళ తాతయ్య, జంజనం మంగళాద్రి, ఇసునూరి వెంకట తాతారావు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ వెనిగళ్ళ వెంకట తాతారావు ప్రసంగిస్తూ కళాశాలను ఆనాడు ఏర్పాటు చేయడం ఎంతో కష్టంతో కూడుకొని ఉన్న పని అయినప్పటికీ ఎంతో శ్రమకు ఓర్చి కళాశాలను 1977 ఆగస్టు 30వ తేదీన ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం కళాశాల పాలకవర్గ సభ్యులు ఇసునూరి చంద్రమోహన్ మాట్లాడుతూ కళాశాల ప్రారంభ దశలో మొదట కేవలం బిఏ, బీకాం కోర్సులతో వీటిజేయం కళాశాలగా ప్రారంభించి అనంతరం సైన్స్ కోర్సులను ఇసునూరి వెంకట తాతారావు ఆర్థిక సహాయంతో ప్రారంభించడం జరిగినదని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల పూర్వ ప్రిన్సిపల్స్ అందే రామ్మోహన్ రావు, కె.వి.ఎస్.ఎన్.శర్మ , డాక్టర్ జి.బి.ఫ్రాంక్లిన్, డాక్టర్ ఎం.రాజశేఖర్ బాబు, డాక్టర్ నిర్మల కుమారి, డాక్టర్ ఎం.జైపాల్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.

పేదల కోసం పనిచేసిన ధన్యజీవి హుస్సేన్ : సిపిఎం

హుస్సేన్‌కు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - తాడేపల్లి

పేదరికంలో ఉండి కూడా ఆ పేదల కోసం పనిచేసిన ధన్యజీవి దర్శనపు హుస్సేనని సిపిఎం సీనియర్ నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి నివాళులర్పించారు. శనివారం తాడేపల్లి పట్టణంలోని ముగ్గు రోడ్డు సిపిఎం కార్యాలయం వద్ద హుస్సేన్ వర్థంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు స్థానిక శాఖ కార్యదర్శి దర్శనపు విజయబాబు అధ్యక్షత వహించారు. వెంకటరెడ్డి మాట్లాడుతూ కూలి రేట్ల పెంపు కోసం పేదల తరపున నికరంగా నిలబడి పని చేశారని చెప్పారు. రాష్ట్రంలో దళితులు, ఇతర మైనార్టీలపై బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తొలుత దర్శనపు హుస్సేన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు , వేముల దుర్గారావు, కోట బాబురావు, ఫిరోజ్, దేవకుమార్, లలితమ్మ, గోపమ్మ, లీలమ్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంక్రీటు తయారీలో నూతన విధానానికి శ్రీకారం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

బ్రహ్మాచారిని అభినందిస్తున్న రిజిస్ట్రార్ డాక్టర్ సుబ్బారావు

భవన నిర్మాణాలలో ఖర్చులను తగ్గిస్తూ ఎక్కువ కాలం మనగలిగే విధంగా కాంక్రీటును తయారు చేయడంలో కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ పరిశోధనా విద్యార్థి కన్నెగంటి జ్యోతిష్య బ్రహ్మాచారి విజయం సాధించారు. ఈ పరిశోధనలో విజయం సాధించినందుకుగాను కెఎల్ డీమ్డ్ వర్శిటీ ఆయనకు పీహెచ్.డి డిగ్రీ ప్రధానం చేసింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని రెంటచింతలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్ విద్యాభ్యాసం కూడా రెంటచింతలలోనే పూర్తిచేసిన ఆయన నాగార్జునా యూనివర్శిటీలో బిటెక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని ఎంటెక్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్‌ను జెఎన్ టియు కాకినాడలో పూర్తి చేశారు. అనంతరం ఆయన సివిల్ ఇంజనీరింగ్ పట్ల ఎంతో మక్కువతో స్థానిక కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ పైన పరిశోధనా విద్యార్థిగా చేరి కాంక్రీటు తయారీలో అనేక రకాల పరిశోధనలు చేశారు. ఎంతో వ్యయప్రయాసలకోర్చి కాంక్రీట్ తయారీ పైన పట్టు సాదించారు. అందులో బాగంగా ఆయన వివిధ సిమెంటీయస్ పదార్థాలు, గ్లాస్ ఫైబర్తో కూడిన రీన్ఫోర్స్డ్ కాంక్రీట్ బీమ్లలో ఫ్లెక్సురల్ లోడింగ్, డ్యూరబిలిటీపై పరిశీలన అనే శీర్షికతో ఆయన సమర్పించిన పరిశోధన ప్రబంధాన్ని ఎగ్జామినర్స్ సమీక్షించి పరిశోధనలోని నూతనత, సాంకేతిక విలువ, అన్వయ యోగ్యతను ప్రశంసించారు. ఈ పరిశోధనను సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్లు డాక్టర్ వి.రంగారావు, డాక్టర్ బి. కామేశ్వరరావుల మార్గదర్శకత్వంలో పూర్తయింది. కెఎల్ వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు పిహెచ్‌డి డిగ్రీని ప్రధానం చేశారు. రిజిస్ట్రార్ డా. కె.సుబ్బారావు మాట్లాడుతూ ఈ పరిశోధన సివిల్ ఇంజనీరింగ్ నిర్మాణాల్లో దీర్ఘకాలిక స్థిరత్వ సామర్థ్యం, నాణ్యత పెంపుకు దోహదపడు తుందన్నారు. పిహెచ్ డి డిగ్రీని అందుకున్న కెఎల్ యు పరిశోధనా విద్యార్థి కన్నెగంటి జ్యోతిష్య బ్రహ్మాచారిని వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ, వైస్ చాన్సర్లు డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ ఏ.వి.ఎస్. ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ కమాండర్ సీనియర్ డైరెక్టర్ గురుమూర్తి, కెఎల్ నిర్మాణ రంగ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.హనుమంతరావు, డీన్ క్వాలిటీ డాక్టర్ కె. రామకఅష్ణ, కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. రాజేష్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ జె.డి. చైతన్య కుమార్ తదితరులు పరిశోధకుడిని అభినందించారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

270వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఏ సి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శనివారం నాటికి 270 రోజులకు చేరుకున్నాయి. దీక్షలను సీఐటీయూ నాయకులు వి.దుర్గారావు, యూనియన్ కమిటీ సభ్యులు వై.సాంబశివ రావు, బి.సూర్యప్రకాష్, డి.అంకయ్య, తుపాకుల నాగేశ్వ రావు, షేక్ సుభాని ప్రారంభించారు. దీక్షలలో షేక్ ఇమాంబి, ఈశరమ్మా, బి.భూలక్ష్మి, వై.రమాదేవి, టి.దుర్గా భవాని కూర్చున్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ మాట్లాడుతూ సెప్టెంబర్ 2 వ తేదీన అమరావతి హైకోర్టులో కార్మికుల కేసు ఫైనల్ హియరింగ్‌లో వాయిదా ఉందని చెప్పారు. ప్రభుత్వం ఏప్పుడు స్పందించినా ఈ సమస్య కు పరిష్కారం లభిస్తుంది అన్నారు. కార్యక్రమంలో ఎన్.సుబ్బారావు, వైజసుబ్బా రావు, డి.నాగేశ్వరావు, సిహెచ్.పిచ్చయ్య, ఎం.ఆశీర్వాదం, నాగేశ్వరావు, డి.మాణిక్యారావు, మరియు మహిళా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

కుంచనపల్లి బాల గణేష్ యూత్ నిర్వాహకుల బృందం

లక్షా 43 వేల 116 రూపాయలు పలికిన కుంచనపల్లి బాల గణేష్ యూత్ లడ్డూ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

గణేష్ ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజైన శనివారం ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుని 11 కేజీల లడ్డు వేలంపాట ను నిర్వాహకులు నిర్వహించారు. గ్రామానికి చెందిన కాజా దుర్గాప్రసాద్ ఒక లక్ష 43 వేల, 116 రూపాయలకు చేజిక్కించుకున్నారు. అనంతరం బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుడి ఊరేగింపు మేళతాళాలతో, డిజె సౌండ్ సిస్టంతో, భక్తి పాటలతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల నాయకులు కాజా వెంకటేశ్వరరావు, తవ్వా లక్ష్మీ వెంకట రమణారావు, కాజా కాశీ రాంబాబు, బాల గణేష్ యూత్ వాలంటీర్లు సిద్దు, సంపత్, అఖిల్, శివరాం, గోపి, మహేశ్వరరెడ్డి, శివరామిరెడ్డి, గుణ, షణ్ముఖ, విగ్నేష్, సాయి శ్రీధర్, గ్రామ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న టిడిపి నాయకులు

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి టౌన్: ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరంగా మారిందని రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు అన్నారు. శనివారం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగ ళగిరి పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, వంగర పెద్ద లక్ష్మయ్య, బట్టు చిదానంద శాస్త్రి, బట్టు వెంకటేశ్వరావు, షేక్ కరీముల్లా, షేక్ నాగూర్ (బచ్చా), జన్నాదుల నాగమల్లేశ్వరరావు, గద్దె శ్రీమన్నా రాయణ, గోలిబాబురావు బండారు సీతారామయ్య పాల్గొన్నారు.

సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు

పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

సచివాలయం, అసెంబ్లీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు కోరారు. ఈ మేరకు పారిశుధ్య కార్మికులతో కలిసి శనివారం సచివాలయంలో మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ పెండింగ్ లేకుండా చూడాలని, కార్మికులను కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ లోకి తీసుకుని ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. కాంట్రాక్టర్ మారినప్పుడల్లా కార్మికులకు సక్రమంగా జీతాలు చెల్లించకుండా, నెలల తరబడి ఇబ్బందులు పెట్టకుండా ప్రభుత్వమే ప్రత్యక్షంగా కార్మికులకు జీతభత్యాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ మేరకు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సచివాలయ పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు టి.శ్రీలత, జి.బుజ్జి, వి.శివకుమారి, బి.బుజ్జి ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కన్నబాబు

అసైన్డ్ భూముల దరఖాస్తుల పరిష్కారంపై సిఆర్‌డిఎ కమిషనర్ సమీక్ష

ప్రజాశక్తి - గుంటూరు

అసైన్‌మెంట్ ల్యాండ్ దరఖాస్తుల పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న ఇతర అంశాలపై సిఆర్‌డిఏ కమిషనర్ కన్నబాబు శనివారం కలెక్టరేట్‌లో సమీక్ష నించారు. సమీక్షలో సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, జిల్లా అధికారులు పాల్గొన్నారు. కన్నబాబు మాట్లాడుతూ భూ సమీకరణ పథకంలో రైతుల నుండి సేకరించిన అసైన్‌మెంట్ ల్యాండ్ దరఖాస్తుల పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న ఇతర అంశాలపై చర్చించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. సమీక్షలో గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, సి.ఆర్.డి.ఎ. యూనిట్ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, సంబంధిత మండల తాహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలను పరిశీలిస్తున్న డిఏఓ జగ్గారావు

ఎరువుల దుకాణాలను పరిశీలించిన డిఏఓ

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఎరువుల దుకాణాలను పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జగ్గారావు శనివారం పరిశీలించారు. ప్రజాశక్తి జిల్లా ఎడిషన్ లో శనివారం ఎరువుల కొరత ధరల మోత పేరుతో ప్రచురించడమైనది. దీనికి స్పందించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మండలంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల నిల్వాలు, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించి రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలన్నారు. రైతుల చేత సంతకం కూడా చేయించుకోవాలన్నారు. ఎమ్మార్పీని మించి అమ్మితే ఎరువుల చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు. మండలంలోని రైతు సేవా కేంద్రాల ద్వారా రెండు మూడు రోజుల్లో ఎరువులు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి డి.కృష్ణయ్య, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ముంపు నివారణపై సిఆర్‌డిఏ కసరత్తు

వీక్షణం

రాజధాని గ్రామాల్లో భూములకు ముంపు సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం కనుగొనేందుకు సిఆర్‌డిఏ కసరత్తు చేస్తోంది. వివిధ వాగుల ద్వారా వచ్చే వర్షం నీటిని, కృష్ణానదికి భారీగా నీరు వచ్చినప్పుడు వచ్చే వరదను నియంత్రించేందుకు రాజధాని గ్రామాల్లో రిజర్వాయర్ల నిర్మాణానికి చర్యలు చేపట్టారు. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గ్రామాల్లో 34 ప్రధాన రోడ్లు, మురుగు నీటి కాల్వలు, నీటిసరఫరా నెట్‌వర్క్‌లు, పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వరద నివారణ పనులు, పాలవాగు, కొండవీటి వాగు, గ్రావిటీ కెనాల్, శాఖమూరు, నీరుకొండ, కృష్ణాయపాలెం రిజర్వాయర్‌లను విస్తరించేందుకు ఇటీవల జరిగిన సిఆర్‌డిఏ సమావేశంలో ఆమోదించారు. వరద నివారణ పనులు కోసం టెండర్ డాక్యుమెంట్‌ల రూపకల్పన చేశారు. ఇందుకు సంబంధించి అన్ని అంశాలతో డిపిఆర్ రూపొందించేందుకు ఆర్వీ అసోసియేట్స్ సంస్థ టెండర్ దక్కించుకుంది. 2015 వరకూ అందుబాటులో ఉన్న వర్షపాతం డేటా ఆధారంగా ప్రస్తుత బ్లూ మాస్టర్‌ప్లాన్ రూపొందించి వరద నివారణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. అయితే 2015 నుంచి 2024 వరకూ ఉన్న వర్షపాతం డేటాతో అనుసంధానం చేసి రిజర్వాయర్లను నిర్మించాలని నిర్ణయించారు. అయితే 2010, 2024లో కృష్ణానదికి 10 లక్షలకు పైగా వచ్చిన వరద ప్రవాహం రాజధాని గ్రామాలను ముంచెత్తిన విషయం తెలిసిందే. రాజధానికి వెలుపల ఉన్న వాగుల నుంచి వచ్చే ప్రవాహాలు భారీ నుంచి అతి భారీ వర్షాల వల్ల ముంపు సమస్య తీవ్రం అవుతుంది. అయితే కృష్ణానదికి వచ్చే భారీ వరదల వల్ల ఈ ముంపు, ముప్పు మరింత పెరుగుతున్నాయి. దీనికి శాశ్వత నివారణ చర్యలు ఇంత వరకు చేపట్టలేదు. వైకుంఠపురం వద్ద 5650 క్యూసెక్కుల నీటిని పంప్ చేసేలా పంపింగ్ స్టేషన్ నిర్మాణం చేపట్టాలని ప్రణాళిక రూపొందించారు. రాజధాని సమీపంలో ఉన్న తాడికొండ, అమరావతి, మేడికొండూరు, ఫిరంగిపురం ప్రాంతాల నుంచి వచ్చే వివిధ రకాల వాగులను నియంత్రించేందుకు గత కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలు ఇప్పటి వరకు సఫలీకృతం కాలేదు. రాజధాని ప్రాంతం ముంపులో తీవ్ర ఇబ్బందిగా మారిన కొండ వీటి వాగు సమస్యకి శాశ్వత పరిష్కారానికి నోచుకోలేదు. పాలవాగు, కోటేళ్లవాగు తదితర వాగుల నివారణకు ఇప్పటి వరకు ప్రణాళికాబద్ధమైన కృషి జరగలేదు. వాగులు రాజధాని గ్రామాల్లోకి వచ్చే వరకు వేచి ఉండి ఆ తరువాత ఎత్తిపోతల ద్వారా ఎత్తిపోసే పథకాల వల్ల ఆశించిన ప్రయోజనం దక్కడం లేదు. కొండవీటి వాగు విషయంలో ఇప్పటి వరకు అదే నష్టం జరిగింది. వాగు ఏప్రాంతంలో మొదలు అవుతుందో ఆ ప్రాంతంలోనే నివారణ చర్యలు చేపడితే తక్షణ ప్రయోజనం ఉంటుందని తద్వారా రైతులు పంటలను నష్టపోకుండా ఉంటారు. రోడ్లు, కల్వర్టులు, డ్రైయిన్లు, బ్రిడ్జిలు దెబ్బతినకుండా ఉంటాయి. ఇప్పటికే రూ.225 కోట్లు ఖర్చు చేసినా కొండవీటి వాగు నివారణ పనులు, నీటిని 16 పంపుల ద్వారా ఎత్తిపోసే విధానం వల్ల ఆశించిన ఫలితాలు రాలేదు. అందువల్ల ప్రభుత్వం వాగులు, వరద నివారణ పనులపై మరింత అధ్యయనం చేసి శాశ్వత ప్రాతిపదికన పనులు చేయాల్సిన చేయాల్సిన అవసరం ఉంది.

- ఎ.వి.డి.శర్మ

రెండు పళ్ల విభాగం విజేత పల్నాడు జిల్లా

బల ప్రదర్శనలో మొదటి బహుమతి పొందిన ఎడ్ల జత

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

రెండు పళ్ళ విభాగంలో శనివారం జరిగిన పోటీల్లో పల్నాడు జిల్లా విజేతగా నిలిచింది. హోరా హోరీగా పోటీలు జరిగాయి. పల్నాడు జిల్లా నర్సరావుపేట మండలం పమిడి అంజయ్య ప్రత్తిపాడు, ఇక్కుర్తి రావిపాడు చెందిన కంబైన్డ్ ఎడ్ల జత 3540.6 అడుగుల దూరాన్ని లాగి మొదటి స్థానంలో నిలిచారు. కడప జిల్లా పెద్ద ముడియం మండలం పాలూరు గ్రామ నికి చెందిన కె.వెంకట హేమలతారెడ్డి బుల్స్ ఎడ్ల జత 3356 అడుగుల దూరాన్ని రెండవ స్థానం కైవసం చేసుకుంది. బాపట్ల జిల్లా కొల్లూరు మండలం అనంతవరానికి చెందిన బూచి లీలా సాయి మనోహర్ ఎడ్ల జత 3192.8 అడుగుల దూరాన్ని లాగి మూడవ స్థానంలో నిలిచారు.ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం అక్కిలేరెడ్డి పల్లెకి చెందిన కూతుర్ల దక్షిత్ రెడ్డి, నిశాంత్ రెడ్డి కంబైన్డ్ ఎడ్ల జత 3164 అడుగుల దూరాన్ని లాగి నాల్గవ స్థానంలో నిలిచింది. పల్నాడు జిల్లా అమరావతి మండలం జిడుగు గ్రామానికి చెందిన భూపన శ్రీనివాసరావు ఇదే పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలం మంచాయ పాలెం గ్రామానికి చెందిన 3106 అడుగుల దూరాన్ని లాగి ఐదవ స్థానంలో దక్కించుకున్నారు.పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం నందిగాం చెందిన కొట్టే బాపనయ్యకి చెందిన ఎడ్ల జతలు 3000 అడుగుల దూరాన్ని లాగి ఆరవ స్థానంలో కైవసం చేసుకుంది. ప్రకాశం జిల్లా మార్టూరు మండలం నాగరాజు పల్లె కి చెందిన తాత ప్రభాకర్ చెందిన ఎడ్ల జతలు 2978.6 అడుగుల దూరాన్ని లాగి ఏడవ స్థానంలో నిలిచింది.గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం కండ్రిగ గ్రామం కి చెందిన ఎన్. రామక్రిష్ణ చారి ఇదే గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం రేపూడి కి చెందిన వెన్నపూస శ్రీనివాస్ రెడ్డి కంబైన్డ్ ఎడ్ల జత 2827.9 అడుగుల దూరాన్ని లాగి ఎనిమిదవ స్థానంలో నిలిచింది గెలుపొందిన పోటీలో గెలుపొందిన ఎడ్ల జత యజమానులకు నిర్వహుకులు బహుమతులు ప్రదానం చేశారు.

ఆదిశేషయ్య కళాపురస్కారం అందుకుంటున్న కాజా వెంకటసుబ్రహ్మణ్యం

చిరస్మరణీయులు భూసురపల్లి ఆదిశేషయ్య

ప్రజాశక్తి - గుంటూరు

దశాబ్దాల పాటు డోలు విద్వాంశునిగా కీర్తి శిఖరాలు అధిరోహించి, రసజ్ఞుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న భూసురపల్లి ఆదిశేషయ్య చిరస్మరణీయులని రైతు సాధికార సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.రామారావు అన్నారు. ఆదిశేషయ్య ఆదర్శాలను ఆయన కుమారుడు డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు కొనసాగించటం ప్రశంసనీయమన్నారు. భూసురపల్లి ఆదిశేషయ్య దశమ ఆరాధన స్థానిక బఅందావన్ గార్డెన్స్ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, అన్నమయ్య కళావేదికపై శనివారం నిర్వహించారు. సంగీత విద్వాంసులు మోదుమూడి సుధాకర్ మాట్లాడుతూ డోలు వాయిద్యం సాధనలో కీర్తి గడించడంతో పాటు ఎంతోమందికి మార్గదర్శకం చేసిన మహోన్నత వ్యక్తిత్వం ఆదిశేషయ్య అని కొనియాడారు. ఈ సందర్భంగా 'భూసురపల్లి ఆదిశేషయ్య కళా పురస్కారం' ప్రముఖ నాట్యాచార్యులు కళారత్న డాక్టర్ కాజా వెంకట సుబ్రహ్మణ్యంకు అందజేశారు. సభకు సాహితీవేత్త మోదుగుల రవికఅష్ణ అధ్యక్షత వహించగా, టాక్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు, దేవస్థానం అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య, గాయత్రి మహిళా సంగీత విద్యామండలి ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషురాణి తదితరులు పాల్గొన్నారు.

జెడిఆర్‌ఎఫ్ ప్రాంతీయ కార్యదర్శిగా రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి - గుంటూరు

జర్నలిస్ట్స్ డెమొక్రటిక్ రైట్స్ ఫోరం ఉమ్మడి గుంటూరు జిల్లా రీజినల్ సెక్రటరీగా సీనియర్ జర్నలిస్ట్ మేడూరి రాజేంద్రప్రసాద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు, గాడిలో పెట్టేందుకు పాత్రికేయ వృత్తి ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. వృత్తిపరంగా పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం నుండి రావలసిన కనీస హక్కులు, సౌకర్యాలపై జెడిఆర్‌ఎఫ్ ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడుతుందని తెలిపారు. పాత్రికేయ వృత్తిలో విలువలతోపాటు సమస్త మానవాళి అభ్యుదయమే జెడిఆర్‌ఎఫ్ ప్రధాన లక్ష్యమని అన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయికళ్యాణచక్రవర్తి

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

ప్రభుత్వ పథకాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయికల్యాణ చక్రవర్తి తెలిపారు. నల్సా పథకాలైన పేదరిక నిర్మూలనకు సమర్ధవంతమైన అమలు పథకం 2015, మానసిక రోగులకు న్యాయసేవలు, వికలాంగులకు అమలు పథకం 2015పై న్యూ మాడ్యూల్ లీగల్ క్యాంపును కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ చక్రవర్తి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి పౌరుడికి వారి వారి విధులతోపాటు చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటుగా కష్టపడి పని చేసే తత్త్వం ప్రతి ఒక్కరికి ఉండాలని తెలిపారు. ప్రజలకు అవహగానా లోపం వల్ల పథకాల లబ్ధిని పొందలేకపోతున్నారని, అర్హత కలిగిన వారికి ఉచితంగా లీగల్ ఎయిడ్, పరిష్కరించదగ్గ అన్ని కేసులలో లోక్‌అదాలత్ ద్వారా రాజీ చేసుకొని సత్వరమే న్యాయం పొందవచ్చని తెలిపారు. నాల్గవ అదనపు జిల్లా జడ్జి, స్పెషల్ ట్రయిల్ అఫ్ ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ఆర్.శరత్‌బాబు మాట్లాడుతూ నల్సా పథకాలను అణగారిన వర్గాలకు చేయూతనివ్వాలని రూపొందించారని, ఉన్నతి స్కీం ద్వారా 108 మంది ఎస్సీ, ఎస్టీ సామజిక వర్గాల వారికి లబ్ది పొందే అవకాశం ఉందని తెలిపారు.ఒకటవ అదనపు జిల్లా జడ్జి వి.ఏ.ఎల్.సత్యవతి మాట్లాడుతూ అణగారిన సామజిక వర్గాల వారికి నల్సా పథకాలపై అవగాహన లేక వారికి ఆర్ధికపరమైన, న్యాయ పరమైన సహాయం అందట్లేదని ప్రజల్లో పథకాలపట్ల సరైన అవగాహన ముఖ్యమని తెలిపారు. జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ మాట్లాడుతూ నల్సా స్కీమ్స్‌లో ముఖ్యమైన లీగల్ ఎయిడ్ లోక్ అదాలత్ ద్వారా సత్వర కేసుల పరిష్కారం, బాధితుల పరిహార స్కీం, వికలాంగులకు, శారీరక మానసిక లోపలున్న వారికి అందే న్యాయ సహాయాలు గురించి వివరించారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.వి.విజయలక్ష్మి, డిఆర్‌ఒ ఎన్ఎస్‌కె.ఖాజావలి, జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ ఇన్చార్జి ఏడి దుర్గాబాయి, బార్ ప్రెసిడెంట్ వై.శివసూర్యనారాయణ, అధికారులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వారు, ప్యానెల్ అడ్వొకేట్లు, పారా లీగల్ వాలంటీర్లు , మీడియేషన్ అడ్వొకేట్లు ప్రజలు పాల్గన్నారు. అనంతరం అర్హులైన వారికి డి.ఆర్.డి.ఏ తరపున 108 మందికి రూ.71 లక్షలు, మెప్మా ద్వారా అర్హులైన మహిళలకు నాలుగు రాపిడో ఆటోలను, శారీరక, మానసిక వికలాంగులకు హియరింగ్ ఎయిడ్స్, టచ్ ఫోన్లు, వీల్‌ఛైర్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతులమీదుగా అందజేశారు.